**వయనాడ్ మ్యాన్ ఈటర్ పులికి పోస్టుమార్టం**
కేరళలోని వయనాడ్ జిల్లాలో అందరినీ హడలెత్తించిన మ్యాన్ ఈటర్ పెద్ద పులి ఎట్టకేలకు మరణించింది. ఇటీవల మనంతవాడి ప్రాంతంలో ఓ కాఫీ తోటలో పనిచేస్తున్న రాధ అనే కార్మికురాలిపై పులి దాడి చేసి, సగం తినేసింది. ఓ ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ అధికారిపైనా ఆ పులి పంజా విసిరింది. పులి కారణంగా ఆ ప్రాంతంలోని ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది.

# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

**అమెజాన్... ఇలాగైతే ఎలా...?**
ప్రముఖ ఈ-కామర్స్ పోర్టల్ అమెజాన్ లో గిఫ్ట్ కార్డుల అంశంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెజాన్ గిఫ్ట్ కార్డుల్లో డబ్బు జమ చేయడం చాలా సులభమైన ప్రక్రియ అని, జమ చేసేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. మీ క్రెడిట్/డెబిట్ కార్డు వివరాలు కానీ, లేదా యూపీఐ సమాచారం కానీ ఎంటర్ చేస్తే సరిపోతుందని పేర్కొన్నారు

సూర్యాపేట | మంగళవారం | 28-01-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 345 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై హైకోర్టులో పిటిషన్

- మున్సిపాలిటీల్లోని రైతు కూలీలకూ ఈ పథకాన్ని వర్తింప చేయాలని హైకోర్టు ఆదేశాలు
- గ్రామాల్లోని రైతు కూలీలకు ఇచ్చి, మున్సిపాలిటీల్లోని కూలీలకు ఇవ్వడం లేదంటూ పిటిషన్
- పిటిషన్‌ను విచారించి సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

2



## కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు వైభవంగా నిర్వహిస్తాం

- మంత్రి కొండా సురేఖ

- మే 15 నుంచి 26 వరకు సరస్వతీ పుష్కరాలు
- పుష్కరాల నిర్వహణ కోసం రూ.25 కోట్లు మంజూరైనట్లు వెల్లడి
- స్నాన ఘట్టాలు, డ్రైనేజీల నిర్మాణం, రోడ్ల విస్తరణ చేపడతామన్న మంత్రి

2



### సిద్ధాంతం కోసం పని చేసిన నాయకులను

# గద్దర్ చంపించారు

**కేంద్రమంత్రి బండి సంజయ్...**

- గద్దర్‌కు పద్మ అవార్డు వస్తుందని ఎలా భావించారని ప్రశ్న
- బండి సంజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం
- దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు

**మంత్రి శ్రీధర్ బాబు తండ్రిని కూడా నక్సలైట్లు హత్య చేశారన్న బండి సంజయ్**

2



హైదరాబాద్,జనవరి27,(నిజం చెపుతాం) గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వాలన్న అంశంపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీజేపీకి, బండి సంజయ్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ గాంధీ భవన్ నుంచి బీజేపీ కార్యాలయం వైపు బయలుదేరారు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## వక్ఫ్ సవరణ బిల్లుకు జేపీసీ ఆమోదం

న్యూఢిల్లీ,జనవరి27,(నిజం చెపుతాం) వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా ➤ మిగతా 2వ పేజిలో..





### అర్హులందరికీ

# రైతు భరోసా ఇస్తాం

**తొలి విడతలో మండలానికి ఓ గ్రామంలో రైతు భరోసా**

- 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు వెల్లడి
- రైతు భరోసా నగదు జమ కొనసాగుతోంది
- రూ.530 కోట్లు జమ చేశాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్,జనవరి27,(నిజం చెపుతాం) రైతు భరోసా నగదు జమ కొనసాగుతోందని, తొలి విడతలో మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా సొమ్మును విడుదల చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈరోజు ఆయన రైతు భరోసా నిధుల విడుదలపై మాట్లాడారు. అర్హులందరికీ రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. మొత్తం 577 మండలాల్లోని 9,48,333 ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేశామని, ఈ మొత్తం రూ.530 కోట్లు అని వెల్లడించారు. రైతు భరోసా సొమ్మును బ్యాంకులో నుంచి తీసుకోవచ్చని చెప్పారు.

# యూజీసీ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నాం

**తెలంగాణ ఉన్నత విద్యామండలి**

- వీసీల నియామకంలో యూజీసీ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడి
- సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయన్న విద్యామండలి
- వీసీలుగా ఉన్నతాధికారుల నియామకం సరికాదన్న చైర్మన్ బాలకృష్ణారెడ్డి



2

హైదరాబాద్,జనవరి27,(నిజం చెపుతాం) యూనివర్సిటీ వీసీలుగా ఉన్నతాధి, కా ం ౦ ల న ౦ నియమించాలనుకోవడం సరికాదని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి అన్నారు. వీసీల నియామకంలో యూజీసీ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. యూజీసీ మార్గదర్శకాలు ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. యూజీసీ మార్గదర్శకాలు సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయన్నారు. వర్సిటీలు స్వతంత్రంగా ఉండాలన్నారు.

### సమ్మె నోటీసు ఇచ్చిన తెలంగాణ

## ఆర్టీసీ కార్మిక సంఘాలు



2

- 21 డిమాండ్లతో సమ్మె నోటీసు
- ఆర్టీసీ ప్రైవేటీకరణ, పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ నోటీసు
- డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మెకు వెళతామని హెచ్చరిక తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాలు

### కుంభమేళాలో పుణ్యస్నానమాచరించిన

# కేంద్ర మంత్రి అమిత్ షా

- త్రివేణి సంగమం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అమిత్ షా
- అమిత్ షాతో పాటు పాల్గొన్న యోగి ఆదిత్యనాథ్, రాందేవ్ బాబా
- ఎల్లుండి మౌని అమావాస్య రోజు దాదాపు 10 కోట్ల మంది వస్తారు



జనవరి27,(నిజం చెపుతాం) కేంద్ర మంత్రి అమిత్ షా కుంభమేళా సందర్భంగా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న మహా కుంభమేళాకు భక్త కోటి తరలి వస్తోంది. 45 రోజుల పాటు జరగనున్న ఈ కుంభమేళాలో ప్రముఖులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈరోజు అమిత్ షా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానమాచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమిత్ షాతో పాటు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురువు రాందేవ్ బాబా కూడా పుణ్యస్నానమాచరించారు. ఈ కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది. ఈ నెల 29న మౌని అమావాస్య కావడంతో ఆ రోజున 8 కోట్ల నుంచి 10 కోట్ల మంది భక్తులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు.

### ఆ హోర్డింగ్ చూసి నవ్వాలో ఏడవాలో

# అర్థం కావట్లేదు

**సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం**

**కాంగ్రెస్ తెచ్చిన పెట్టుబడులు చూసి మనకు కడుపు మంట అంటున్నారని ఆగ్రహం**

- ఉద్యమం సమయంలో విద్యార్థుల పైకి రేవంత్ రెడ్డి తుపాకీ గురిపెట్టాడన్న కేటీఆర్
- రైతు భరోసాపై ఒకే ప్రసంగంలో రేవంత్ రెడ్డి రెండు మాటలు చెప్పారని విమర్శ

హైదరాబాద్,జనవరి27,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఏర్పాటు చేసిన హోర్డింగ్ చూసి నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'పెట్టుబడులను చూసి కడుపు మంటా? వాడండి ఈనో' అంటూ ఇటీవల ఓ హోర్డింగ్‌ను ఏర్పాటు చేశారు. దీనిపై కేటీఆర్ స్పందించారు. ఈ సిపాయిలు (కాంగ్రెస్ ప్రభుత్వం) తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి మనకు అజీర్తి అయిందట... మనం ఈనో తాగాలట అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు.



2

## ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మార్గదర్శకాలు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం



- అందరికీ ఇళ్లు పథకంపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు
- ఉత్తర్వులు జారీ చేసిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
- రెవెన్యూ మంత్రి చైర్మన్ గా ఏర్పాటైన కమిటీ ఆధ్వర్యంలో పర్యవేక్షణ
- కమిటీలో సభ్యులుగా పురపాలక, గృహ నిర్మాణ శాఖ మంత్రులు, అధికారులు

2

# సిద్ధాంతం కోసం పని చేసిన నాయకులను గద్దర్ చంపించారని ఆరోపణ

**మొదటిపేజీ తరువాయి..**
**- బండి సంజయ్ ఏమన్నారంటే?**

కేంద్రం ప్రకటించిన పద్మ అవార్డుల జాబితాలో తెలంగాణ ప్రభుత్వం సిఫార్సు చేసిన వారిలో ఒక్కరికీ అవార్డు ప్రకటించలేదని కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. పద్మ అవార్డుల ప్రకటనలో కేంద్రం ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించిందని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు.కాంగ్రెస్ నేతల విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. గద్దర్ వంటి వారిని సిఫార్సు చేశారని, అలాంటి వారికి పద్మ అవార్డు వస్తుందని ఎలా భావించారని ప్రశ్నించారు. నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన బీజేపీ కార్యకర్తలను హత్య చేయించారని ఆరోపించారు. గద్దర్ మీద విమర్శలు చేస్తే కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారని, కానీ కానీ నక్సలైట్లు చాలామందిని చంపేశారన్నారు. బీజేపీ నేతలతో పాటు కాంగ్రెస్, టీడీపీ నేతలను కూడా హత్య చేశారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తండ్రిని, ఎంపీ డీకే అరుణ తండ్రిని కూడా నక్సలైట్లు హత్య చేశారన్నారు. దీనికి కాంగ్రెస్ నేతలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలను చంపిన సమయంలో రేవంత్ రెడ్డి ఆ పార్టీలో లేరన్నారు. గద్దర్ అవార్డులకూ బీజేపీ వ్యతిరేకమని, మా వాళ్లు ఈ అవార్డును తీసుకోరన్నారు.

# యూజీసీ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి..**

ఈ అంశంపై ఒక కమిటీని వేసుకున్నామని, కమిటీ ఇచ్చే రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. వర్సిటీల్లో ఖాళీల భర్తీపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు.కాగా, రాష్ట్రాల పరిధిలోని విశ్వవిద్యాలయాల మార్గదర్శకాల్లో మార్పుల చేస్తామంటూ యూజీసీ రాష్ట్రాలకు ప్రతిపాదనలు పంపించింది. వీటి ప్రకారం వీసీలను నియమించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లభిస్తుంది.

# సమ్మె నోటీసు ఇచ్చిన తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాలు

**మొదటిపేజీ తరువాయి..**

ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. 21 డిమాండ్లతో సమ్మె నోటీస్‌ను ఇచ్చారు. ఆర్టీసీ ప్రైవేటీకరణ, పెండింగ్ సమస్యల పరిష్కారం, ప్రభుత్వంలో ఉద్యోగుల విలీనం, రెండు పీఆర్సీల అమలు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు చెల్లింపు తదితర డిమాండ్లు ఉన్నాయి.సమ్మె నోటీసులు ఇవ్వడానికి కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున బస్ భవన్ తరలి వచ్చారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను మోహరించారు.తమ డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని కార్మిక సంఘాల నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో డిపోలను ప్రైవేటీకరణ దిశగా తీసుకు వెళుతున్నారని ఆరోపించారు. ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్లను రద్దు చేసి కార్మికుల పని గంటలను పెంచారని మండిపడ్డారు

# ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మార్గదర్శకాలు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

అందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నేడు ఉత్తర్వులు జారీ చేశారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గ్రామాల్లోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 2 సెంట్లు స్థలం ఇవ్వనున్నారు. ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో తెలిపారు. పదేళ్ల కాల పరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్టు వివరించారు. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇచ్చేలా విధివిధానాలకు రూపకల్పన చేశారు. ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకే ఉచిత ఇంటిస్థలం కేటాయిస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు రాష్ట్రంలో ఇంకెక్కడా ఇంటిస్థలం, సొంత ఇల్లు ఉండకూడదని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లో లబ్ధిదారులుగా ఉండరాదని తెలిపారు. రెవెన్యూ మంత్రి చైర్మన్‌గా ఏర్పాటైన కమిటీ ఈ అందరికీ ఇళ్లు పథకాన్ని పర్యవేక్షిస్తుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పురపాలక, హౌసింగ్ శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు ఈ కమిటీలో సభ్యులుగా వ్యవహరిస్తారని వివరించారు.వివిధ శాఖల మధ్య సమన్వయానికి అధికారుల కమిటీని కూడా నియమిస్తున్నట్టు ఉత్తర్వుల్లో వెల్లడించారు.

# కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు వైభవంగా నిర్వహిస్తాం: కొండా సురేఖ

కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... సరస్వతీ నది పుష్కరాల నిర్వహణ కోసం పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు... 12 రోజుల పాటు పుష్కరాలు నిర్వహిస్తామన్నారు.పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసిందన్నారు. స్నాన ఘట్టాలు, డ్రైనేజీల నిర్మాణం, రోడ్ల విస్తరణకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# ఆ హెూర్డింగ్ చూసి నవ్వాలో ఏడవాలో అర్థం కావట్లేదు

**మొదటిపేజీ తరువాయి..**

ఈ సందర్భంగా మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులకు వ్యతిరేకంగా ఉన్నాడని విమర్శించారు. ఏకంగా విద్యార్థుల పైకి తుపాకీ గురిపెట్టాడని ఆరోపించారు. తొమ్మిది నెలల పాటు ఓ తల్లి బిడ్డను ఎలా తన కడుపులో మోస్తుందో... అలాంటి ఇబ్బందులను బీఆర్ఎస్ ఉద్యమం సమయంలో పడిందన్నారు. 14 ఏళ్ల పాటు కేసులు ఎదుర్కొని, లాఠీ దెబ్బలు తిని, ఎన్నో అవమానాలు భరించి తెలంగాణను సాధించిందన్నారు. కానీ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమిటో చెప్పాలని నిలదీశారు. రేవంత్ రెడ్డి పెట్టుబడులు తెస్తే అందరికంటే ఎక్కువగా సంతోషిస్తామన్నారు. రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు అని గప్పాలు కొట్టడం సరికాదన్నారు. 2024లోనూ పెట్టుబడులు తెచ్చామంటూ ఇలాగే చెప్పారని, కానీ ప్రజలకు మీ మీద అనుమానాలు ఉన్నాయన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో... కాంగ్రెస్ పార్టీ 420 హామీల్లో వాస్తవం కూడా అంతే ఉంటుందన్నారు.ప్రజల సొమ్ముతో హెూర్డింగ్స్ పెడుతున్నారని ఆరోపించారు. అందులో మా బొమ్మలతో మీకేం పని... మీ బొమ్మలు పెట్టుకోండని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతనైతే వారు చెప్పిన పెట్టుబడులు ఎప్పుడు వస్తాయో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పని కంటే... ఎక్కువ పని చేస్తే రేవంత్ రెడ్డికి సన్మానం చేస్తామన్నారు.నిన్న కొడంగల్?లో ఒకే ప్రసంగంలో రైతు భరోసాపై సీఎం రేవంత్ రెడ్డి రెండు మాటలు మాట్లాడారన్నారు. అపరిచితుడు సినిమాలో రాము, రెమోలా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. రైతు భరోసా డబ్బులు రేపు తెల్లారేసరికి పడతాయని మొదట చెప్పారని, ఆ తర్వాత కాసేపటికే ఈ నెల 31 అని మాట మార్చాడన్నారు. కాంగ్రెస్ నేతల మాటలకు గ్యారెంటీ లేదన్నారు. ఓట్ల కోసమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అంటున్నారని ఆరోపించారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

**మొదటిపేజీ తరువాయి..**

గ్రామాల్లోని రైతు కూలీలతో పాటు మున్సిపాలిటీల్లోని రైతు కూలీలనూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలోకి తీసుకు రావాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద గ్రామాల్లోని రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చి, మున్సిపాలిటీల పరిధిలోని రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. భూమి లేని రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రైతు ఆత్మీయ భరోసా కోసం దరఖాస్తులను స్వీకరించింది.గ్రామాల్లోని రైతు కూలీలకు ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదని పేర్కొంటూ నారాయణపేటకు చెందిన గవినోళ్ళ శ్రీనివాస్ అనే వ్యక్తి ఈ పిటిషన్ వేశారు.రాష్ట్రంలో 129 మున్సిపాలిటీలు ఉన్నాయని, ఈ మున్సిపాలిటీలలో 8 లక్షల మందికి పైగా రైతు కూలీలు ఉన్నారని పిటిషనర్ తరపు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ హైకోర్టుకు తెలిపారు. గ్రామాల్లోని రైతు కూలీలకు ఈ పథకం ఇచ్చి, పట్టణ కూలీలకు ఇవ్వకపోవడం సరికాదన్నారు. రైతు కూలీలు ఎక్కడ ఉన్నా సమానంగా చూడాలన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు జేపీసీ ఆమోదం..

**మొదటిపేజీ తరువాయి..**

వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ (%జీూజ%) పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా14 సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ చైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీలో ఎన్డీయే సభ్యులు సూచించిన మార్పులకు ఆమోదంలభించగా విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి. వీటిపై ప్రతిపక్ష ఎంపీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీ పనిచేయలేదని విపక్ష సభ్యులు ఆరోపించారు. మొత్తంగా జేపీసీ సూచించిన 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. జనవరి 31న తుది నివేదిక లోక్సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం.

# ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి



సంస్థాన్ నారాయణపురం,జనవరి27, (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం మహమ్మదాబాద్ గ్రామంలో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఉప్పరి ఉషయ్య,నర్సమ్మ లకు 3000 మూడు వేల రూపాయలను ఆసరాగా అందించారు.ఈ నేపథ్యంలో మండలంలో ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ మండల ప్రజలను అన్నితానై ఆదుకుంటున్న నాయకుడని మండల ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్,ప్రముఖ రెడ్డి,మునగాల గోవర్ధన్ రెడ్డి,మునగాల మీనా రెడ్డి,ముత్యాల చంద్రయ్య,దంటిక ముత్యాలు,మునగాల సత్తి రెడ్డి, దంటిక శంకరయ్య,స్కూల్ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు,పాల్గొన్నారు.

# కుమార స్వామికి శాలువా చిత్రపటంతో సన్మానం



ఆలేరు జనవరి 27 (నిజం చెపుతాం) నవ తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ గా దశాబ్ద కాలంగా ప్రజలకు సేవలందిస్తున్న యేలుగల కుమారస్వామిని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోనీ స్థానిక శ్రీ లక్ష్మీదేవి గోదాదేవి సహిత రంగనాయక ఆలయంలో లైక్ కమిటీ చైర్మన్ మొర్తాల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారిని శాలువా తో సన్మానించారు.అలాగే శ్రీ లక్ష్మీదేవి,గోదాదేవి సహిత రంగనాయక స్వామి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మంగళగిరి శేషగిరి,వరదరాజులు,పోరెడ్డి ప్రసాదు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన పీఆర్టియు నాయకులు



ఆలేరు జనవరి 27 (నిజం చెపుతాం) పీఆర్టియు టిస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు సి.పీ.ఎస్ విధానాన్ని రద్దు చేయాలని పిఆర్టియు ఆలేరు మండల శాఖ తరపున యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు తహసీల్దార్ అంజి రెడ్డికి వినతి పత్రన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఆర్టీయు టి.ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ మాట్లాడుతూ సి.పీ.ఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఓ.పీ.ఎస్ విధానాన్ని అమలు చేయాలని,సిపిఎస్ విధానం రద్దు అయ్యేంతవరకు పిఆర్టియు సంఘం ఉద్యమిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాని జోసెఫ్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బస్వాక రాములు,ఆకుల వేణుగోపాల్,సత్యనారాయణ రెడ్డి,పూల నాగయ్య,చామల శ్రీధర్,లక్ష్మణ్,సైదులు,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాల రాఘవరెడ్డిని పరామర్శించిన ధైద రవీందర్



నకిరేకల్ జనవరి 27( నిజం చెప్తాం )నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఈరోజు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వన్నాల రాఘవ రెడ్డి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను వారి స్వగృహం వెళ్లి పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ మరియు వారితో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరవోలు ఉపేందర్ రెడ్డి వంటేపాక నక్షత్ యూసుఫ్ చెనగాని రాజశేఖర్ గౌడ్ శ్రవణ్ రెడ్డి అశోక రెడ్డి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు జనవరి 27 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో జనవరి 30న నిరుద్యోగ విద్యార్థులకు "మెగా జాబ్ మేళా - 2025" ఏర్పాటు చేయనైనది.ఈ సందర్భంగా ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మెగా జాబ్ మేళా - 2025 పోస్టర్ ను సోమవారం నాడు ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ యువత చదువుకున్న చదువుకు తగ్గ ఉద్యోగం,వారి నైపుణ్యతకు తగ్గ ప్రతిఫలం ఈ జాబ్ మేళాలో లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం,వైస్ ప్రిన్సిపాల్ ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎస్.నాగమణి, వి.నందకుమార్,డాక్టర్ మల్లేశం,డాక్టర్ రవీందర్,వెంకటేశ్వర్లు,డాక్టర్ ఎన్సీ సౌజన్య,డాక్టర్ జె.భారతి,డాక్టర్ ముత్యాలు,విద్యాసాగర్, బాలరాజు మరియు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో ఎద్దు మృతి




తిరుమలగిరి( సాగర్) (నిజం న్యూస్):27-01-2025: తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తండా గ్రామపంచాయతీ చక్కోలం తండాలో కుర్ర గణేష్ తండ్రి లక్ష్మ గారి రైతు ఎడ్ల పందాలు తీసుకొచ్చిన ఎద్దు పొలం బావి వద్ద కరెంటు షాక్ తో ఉదయం 11 గంటలకు చనిపోవడం జరిగింది ఎద్దు ఖరీదు సుమారుగా 1,40,000 కలదు కుర్ర గణేష్ వ్యవసాయానికి మరియు ఎడ్ల పందాలకు రెండు ఎడ్లను కొన్ని నెలల క్రితమే 280000 పెట్టి తీసుకోవడం జరిగింది వ్యవసాయాన్ని పనికొచ్చే యెుద్దు చనిపోవడంతో కుటుంబంలో విషాద ఛాయలు అల్లుకున్నాయి కొర్ర గణేష్ రైతుకు స్వచ్ఛంద సంస్థల వాళ్ళు మరియు ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలి



### -మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్



వలిగొండ జనవరి 27 (నిజం చెపుతాం)భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం లేకుండా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి భువనగిరి నియోజకవర్గం ప్రజలను అవమాన పరిచిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే నియోజకవర్గ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని వలిగొండ మండల మాలమహానాడు అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నో కష్టాలకు, అవమానాలకు ఓర్చి కులమత బేధం లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించి తన జీవితాన్ని భారత ప్రజలకు దారపోసి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన అందించిన రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి అంబేద్కర్ నే అవమానపరిచి ఆయన చిత్రపటం లేకుండా గణతంత్ర దినోత్సవంలో జెండా ఆవిష్కరణ చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీనియర్ పురుషుల జిల్లా కబడ్డి సెలక్షన్స్



ఆలేరు జనవరి 27 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి (ఎం) లో జనవరి 30వ తేదీన గురువారం నాడు ఉదయం 10 గంటలకు సీనియర్ పురుషుల కబడ్డి సెలక్షన్స్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ యాదవ్ కోరిక మేరకు జిల్లా సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య అన్నారు.ఇందులో పాల్గొన్న వలసిన క్రీడాకారులు బరువు 85 కిలోల లోపు వారై ఉండాలనీ మరియు ఆధార్ కార్డుతో రావాలి.ఇట్టి సెలక్షన్స్ లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు తేదీ:ఫిబ్రవరి 4 నుండి 7 వరకు అదిలాబాదు జిల్లాలోని డైట్ కళాశాల క్రీడా మైదానంలో జరుగు రాష్ట్ర క్రీడలలో పాల్గొంటారనీ వారు అన్నారు.మరిన్ని వివరాలకు కబడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహేందర్ యాదవ్, సెల్:9912765695 నెంబర్ కు సంప్రదించాలి సూచించారు.

## కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి




మోటకొండూరు: జనవరి 27(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఆశానిపాతంగా మారిన కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్టియుటిఎస్ మండల శాఖ అధ్యక్షుడు కె.ఉమా శేఖర్,ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్ అన్నారు. సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులకి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం నూతనంగా యుపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని చూస్తుందని దానిని అనుమతించకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రభుత్వం పాత పింఛన్ విధానాన్ని అమలు పరచాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకేష్, ఎన్నికల కమిటీ కన్వీనర్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల రమేష్,జిల్లా కార్యదర్శులు శ్రవణ్ కుమార్,రాజశేఖర్ రెడ్డి,భవాని మండల కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి,ఉపాధ్యాయులు సుధారాణి,శ్రీలత,సిఆర్పి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరునగరు గంగాధర్ వర్ధంతి ఘనంగా నివాళులు..

మిర్యాలగూడ జనవరి 27 (నిజం చెపుతా%శీ% న్యూస్)మిర్యాలగూడ రాజీవ్ చౌక్ వద్ద ఫ్రీడమ్ ఫైటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వర్గీయ తిరునగరు గంగాధర్ 5వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్.ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన తిరునగరు గంగాధర్ మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన నేత అని కొనియాడారు.తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మీభర్గవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్కైలాబ్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దైదా సంజీవరెడ్డి, పగిడి రామలింగయ్య, మెరుగు రోశయ్య, ఉబ్బపల్లి సోములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, గాయం ఉపేంద్రరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, జిల్లా నాయకులు చేగోడు బాలు, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, తలకొప్పుల సైదులు, మాజీ వైస్ చైర్మన్



మగ్దూం పాషా, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ ఖాదర్, అంబటి సోమయ్య, పెద్ది శ్రీనివాస్ గౌడ్, సైదులుబాబు, మెరుగు శ్రీను, మన్నెం లింగారెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా, టిఆర్ఎస్ నాయకులు ఇలియాస్ ఖాన్, మజీద్, పిన్నబోయిన శ్రీనివాస్, అయిల వెంకన్న, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రమేష్, చిల్లంచర్ల శ్రీనివాస్, ఎండి మహమూద్, తాజా మాజీ కౌన్సిలర్స్ ఆయిల్ శ్రీను,



ఉదయభాస్కర్, సలీం, గోవింద్ రెడ్డి, బంటు రమేష్, మలగం రమేష్, నవాబ్, అమృత, సత్యం, కోల వెంకన్న, జలంధర్రెడ్డి, బీజేపీ నాయకులు చిలుకూరి శ్యామ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు స్వర్గీయ తిరునగరు గంగాధర్ స్మృతిని గౌరవిస్తూ, ఆయన ఇచ్చిన ఆదర్శాలను నిలుపుకోవాలని పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి -బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ జనవరి 27(నిజం చెపుతాం న్యూస్)ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ నందు బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర మరియు బంజారా గోత్రనామాలను ప్రచురించడం అభినందనీయం. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కొరకు ఉపాధ్యాయులు నిరంతరము విద్యార్థులకు చైతన్య పరుస్తూ, శ్రామిస్తూ విద్యార్థులు వారి లక్ష్య సాధన కోసం వారిని చైతన్యం చేయడానికి కష్టపడి పని చేయాలని, ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, టి జి యు ఎస్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, మిర్యాలగూడ ఎంఈఓ బాలు నాయక్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులు నాయక్ ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, పిజియుఎస్ నాయకులు వెంకట్రాం నాయక్, విద్యాచందర్ నాయక్, హరి నాయక్, శ్రీను నాయక్, సీతారాం నాయక్, తులసిరామ్ నాయక్, శంకర్ నాయక్, శ్రీనివాస రావు నాయక్,హేమ నాయక్, గిరి నాయక్, నాగా నాయక్, వాలియా నాయక్, బాలు నాయక్, కిరణ్, కాపురా నాయక్, అరుణ, కుర్ర శ్రీను గారలు తదితరులు హాజరైనారు



# ఆటో డ్రైవర్స్‌కు అండగా ఉంటా ...

### -రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఎమ్మెల్యే బత్తుల

మిర్యాలగూడ జనవరి 27 (నిజం చెపుతాం న్యూస్)ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్‌లో తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్‌తో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు ఆటో డ్రైవర్స్‌కు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆటో డ్రైవర్స్‌తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ, "మిర్యాలగూడ పట్టణంలో ఒకే ప్రధాన రహదారి ఉండటంతో కమర్షియల్ కాంప్లెక్స్‌లు, చిరు వ్యాపారులు, బస్సులు, ఆటోలు, ప్రజలందరూ ఒకే రోడ్డుపై ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్నాయి. వీటిని తగ్గించేందుకు మేము అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ఆటో డ్రైవర్స్ కూడా తమ వంతు బాధ్యతగా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలి" అన్నారు.ఆటో డ్రైవర్స్‌కి ప్రత్యేక ఆహ్వానం:"రహదారిపై ప్రతిరోజూ ఉండే వ్యక్తులు ఆటో




డ్రైవర్స్‌నే కావడం వల్ల వారి అనుభవం ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుంది. ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవర్ యాప్రాన్ ధరించాలి. మిర్యాలగూడ ఆటో డ్రైవర్స్‌ను చూసి ఇతర ప్రాంతాల వారు మెచ్చుకోవాలి. అవసరమైతే నా ఖర్చుతో ప్రతి ఆటో డ్రైవర్‌కు కాకి కలర్ యాప్రన్ కుట్టిస్తాను," అని బిఎల్ఆర్ ప్రకటించారు.లైసెన్స్‌లపై జాగ్రత్త:"ప్రతి ఆటో డ్రైవర్‌కు లైసెన్స్ ఉండాలి. లైసెన్స్ లేని డ్రైవర్స్ వల్ల ట్రాఫిక్ పెరగడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు



ఎక్కువ అవుతున్నాయి. లైసెన్స్ లేని డ్రైవర్స్ వెంటనే అప్లికేషన్ పెట్టుకోవాలి. ఎగ్జామ్ పాస్ అయితే, నా ఖర్చుతో లైసెన్స్ ఇప్పిస్తాను" అని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్లకు హామీ:"మీ సహకారం ఉంటే అర్హులైన నిరుపేద ఆటో డ్రైవర్స్‌కు ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తాను," అని అన్నారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, ఆటో డ్రైవర్స్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

### -పద్మశ్రీ ప్రకటించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన వేడుకలు

మిర్యాలగూడ జనవరి 27 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ: సామాజిక సేవలో 30 సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించి గౌరవించడంపై స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ ఇంచార్జి మచ్చ ఏడుకొండలు మాదిగ మాట్లాడుతూ, "మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం గర్వకారణం. ఆయన జాతి కోసం, సామాజిక సమస్యలపై పోరాడి ఆరోగ్యశ్రీ వంటి పథకాల రూపకల్పనకు మార్గదర్శకులయ్యారు," అని అన్నారు.పాలాభిషేకం అనంతరం బాణాసంచా కాల్చి మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, సబ్ కలెక్టర్ కార్యాలయానికి కూడా మిఠాయి అందజేశారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్, వైహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, రేవూరి వీరప్రతాప్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆకారపు రాములు, దైద కిరణ్ కుమార్, దైద రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పోలేపాక సురేందర్, ఉబ్బపల్లి శంకర్, దైద శ్రీనివాస్, రాంనాగయ్య, మహంకాళి సురేష్, దైద సురేష్, ఖాజా, సైదులు, గూడపూరి విజయ్, కొత్తపల్లి సైదులు, ధైద శరత్ కుమార్, అవిరెండ్ల సందీప్, చిలుముల కొండల్, ధైద వెంకయ్య, దైద సాయి, ఉబ్బపల్లి రాజు, కందికంటి విష్ణు తదితరులు పాల్గొన్నారు.ఈ



సందర్భంగా వక్తలు మందకృష్ణ మాదిగ సేవలను కొనియాడుతూ, దేశంలో సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# రాయల్ యూత్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు మాజీ కౌన్సిలర్ లకు ఘన సన్మానం

చౌటుప్పల్,జనవరి 27(నిజం చెపుతాం): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 16,వ వార్డు బంగారి గడ్డ రాయల్ యూత్ ఆధ్వర్యంలోమాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు 20వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్ లను సోమవారం బంగారు గడ్డ లోని రాయల్ యూత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ 16,20వ వార్డులో చేసిన అభివృద్ధి పనులను కొనియాడారు.వార్డులో ఉన్న సమస్యలు అన్నిటిని పరిష్కరించి,అన్ని విధాలుగా కాలనీ అభివృద్ధి చేశారని,చైర్మన్ గా 5 సంవత్సరాల కాలంలో చౌటుప్పల్ మున్సిపల్ పట్టణానికి వారు చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకుని వారిని మరియు 20వ వార్డు కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్ ను చేసిన సేవలను కూడా గుర్తు చేసుకుని వారిరువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు బంగారుగడ్డ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డ్,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**- జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్**



అడవిదేవులపల్లి:జనవరి 27(నిజం న్యూస్)అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందజేయాలని,అధికార పార్టీ నేతలకు కాకుండా అర్హులైన నిరుపేదలకే అందేటట్టు చూడాలని జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అలాగే రైతులందరికీ రైతు బంధు ఇవ్వాలని,కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ఆయన అన్నారు.

# నల్లగొండ రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలి

**-రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్ పై జంగ్ సైరన్.. సట్టు తిరుమలేష్**

రాజపేట,జనవరి27(నిజంచెపుతాం) కాంగ్రెస్ సర్కార్ రైతు మోసాలపై మంగళవారం నల్లగొండ వేదికగా జంగ్ సైరన్ కు బీఆర్ఎస్ పార్టీ సన్నద్ధమవుతుందని. రాజపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు మహా ధర్నాకు అడుగడుగున ఆటంకాలు సృష్టించిన,బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించి అనుమతులు సాధించిందన్నారు. రైతులకు అసంపూర్తిగా రుణమాఫీ,రైతు భరోసా ఇలా అనేక రకాలుగా రైతులను మోసపూరిత హామీలతో ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. జనవరి 26 అర్ధరాత్రి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, ఏ ఒక్కరి ఖాతాలో నగదు జమ కాలేదని ఎద్దేవా చేశారు. సోమవారం ఉదయం 11 గంటలకి రైతులందరూ కూడా బ్యాంకు దగ్గరకొచ్చి మా ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమాయాయాన్ని బ్యాంక్ అధికారులు అడిగారు దీంతో వారు ఎవరికీ డబ్బులు పడలేదని చెప్పడంతో రైతులు అయోమయానికి గురై నిరాశతో వెనుదిరిగారని, ఇలాంటి మోసాలపై రేవంత్ సర్కార్ కు తగిన బుద్ధి చెప్పాలని ఉద్దేశంతోనే నల్లగొండలో రైతు మహా ధర్నాను నిర్వహిస్తున్నామ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు బేడిదే వీరేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల భాగ్యలక్ష్మి,బొంగోని ఉప్పలయ్య,నరసయ్య, సుదర్శన్, వెంకటేష్, నర్సింలు,కిష్టయ్య,పులంగారి శేషాద్రి, మంచాల రాములు తదితరులు ఉన్నారు.




# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆర్డీవోకు వినతిపత్రం

**- విద్యాశాఖ మంత్రిని నియమించి,రానున్న బడ్జెట్లో విద్యాశాఖకు 20 శాతం నిధులు కేటాయించాలి**

**- పల్లగొర్ల మోదీరాందేవ్**

చౌటుప్పల్,జనవరి 27(నిజం చెపుతాం):విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్,ఎడ్ల మహాలింగం సోమవారం చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన రూ :7500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని,ఇప్పుడు ఇస్తున్న స్కాలర్షిప్ 5000 నుండి 20 వేలకు పెంచాలన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు భరించి,విద్యాశాఖ మంత్రిని నియమించి రానున్న 2025 బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలన్నారు. ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలు అమలు చేసి,విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలని కోరారు. యువతలకు స్కూటీలు ఇవ్వాలని,సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు 3500 పెంచాలి సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి స్కాలర్షిప్ అందకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు.ఇంటర్ విద్యార్థులకు ఇస్తున్న రియంబర్స్మెంట్ 1700 నుండి 10000 పెంచి,రాష్ట్రంలో ఖాళీ ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగలకు 3000ల నిరుద్యోగభృతి ఇవ్వాలి. ప్రభుత్వ మేనిఫెస్టోల ఇచ్చిన అన్ని హామీలు అమలు చెయ్యాలని, విద్యార్థుల సమస్యలపై ఐఏఎస్ కమిటిని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో ను కోరారు.ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం,అశోక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎం.జీ.ఎం హాస్పిటల్లో బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు గ్రహీతగా ఎంపికైన డాక్టర్ విజయ భార్గవ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 27(నిజం చెపుతాం) వరంగల్లోని మహాత్మా గాంధీ హాస్పిటల్ లో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ విజయ భార్గవ్ కి బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు రావడంతో భువనగిరి పట్టణ కేంద్రంలోని డాక్టర్ విజయ భార్గవ్ ను పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఈరపాక నరసింహ మాట్లాడుతూ...పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్న ఈ సమాజంలో డాక్టరు విజయ భార్గవ్ లాంటి డాక్టర్ ఉండడం భువనగిరి పట్టణ ప్రజల అదృష్టమని విజయ భార్గవ్ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక మంది ప్రాణాలను కాపాడినటువంటి గొప్ప డాక్టర్ అని అతి తక్కువ ఫీజులతో...అతి తక్కువ మందులతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి రోగులను కాపాడుతూ సేవలందిస్తున్న ఘనత ఆయనకు దక్కుతుందని ఇలాంటి డాక్టర్ కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మంచి శక్తిని ప్రసాదించాలని ఆ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామిని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘు బాబు,గ్యాస్ చిన్న దాకూరి ప్రకాష్,కాలియా నాగరాజ్,అందే నరేష్, యువజన కాంగ్రెస్ నాయకులు బట్టు సందీప్,ఎండి.మసూద్,అలీమ్, కాలియా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్యు జిల్లా జనరల్ కౌన్సిల్ని విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ...

**- శాస్త్రీయ విద్య సాధనకై పోరాడుదాం.**

**- విద్యార్థి అమరవీరుల ఆశాలను కొనసాగిద్దాం.**

**- పిడిఎస్యు జిల్లా నాయకులు బానోత్ దేవేందర్.**




మహబూబాబాద్ బ్యూరో 27-01-2025 (నిజం న్యూస్):మహబూబాబాద్ జిల్లా పట్టణంలో 31-01-2025 నా టి.పి.టి.ఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర్ల జూనియర్ కళాశాల నందు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా నాయకులు బి దేవేందర్ మాట్లాడుతూలి శాస్త్రీయ విద్యాసాధనకై, సమ సమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిస్తూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులపై పోరాడుతున్న విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్యు విద్యార్థి అమరవీరుల ఆశయబాటలో పయనిస్తూ సామాజిక పోరాటాల్లో భాగస్వామ్యం అవుతుంది. మహబూబాబాద్ జిల్లా ఏర్పడిన నాటినుండి జిల్లాలోని ప్రభుత్వ విద్యారంగంపై పాలకులు, ప్రభుత్వ అధికారులు సవితి తల్లి ప్రేమను చూపిస్తున్నారు. సంక్షేమ హాస్టల్స్ సమస్యలకు నిలయాలుగా మారగా జూనియర్, డిగ్రీ కళాశాలలు గాలిలో దీపంగా మిగిలాయి. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దొపిడికి అడ్డు అదుపు లేకుండా పోయింది. పిండి కొద్ది రొట్టెల ఎంత డబ్బు ఉంటే అంత విద్య అంటూ విద్యాసంస్థల ప్రవర్తిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణకై, వాటిలోని సమస్యలను పరిష్కరించలని, కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ ఫీజుల దోపిడీలను నిలువరించాలని ఉద్యమాలను నిర్వహిస్తుంది. ఈ క్రమంలో సంస్థగతంగా కార్యక్రమాలను సమీక్షించుకునేందుకు ఈనెల 31వ తేదీన మహబూబాబాద్ పట్టణంలోని టీపీటీఎఫ్ కార్యాలయం నందు జిల్లా జనతల్ కౌన్సిల్ ని నిర్వహించుకోబోతుంది. ఈ జనరల్ కౌన్సిల్ ని జిల్లాలోని ప్రగతిశీల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినేష్, ప్రకాష్ , సాగర్, ప్రవలిక, అనుష, తదితరులు పాల్గొన్నారు.




# మద్యం సేవించి లారీ నడిపిన డ్రైవర్ రిమాండ్

**- మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు**



చౌటుప్పల్,జనవరి 27(నిజం చెపుతాం):చౌటుప్పల్ పరిధిలోని ప్రతిష్ట కంపెనీ దగ్గర రోడ్ మీద ఈనెల 24న నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన కోడూరు రవీందర్ వృత్తిరీత్యా లారీ డ్రైవర్ అతను అతిగా మద్యం సేవించి అతివేగంగా,అజాగ్రత్తగా లారి నడిపి,బైకుపై వెళ్తున్న రామన్నపేట మండలం తుమ్మల గూడెం గ్రామానికి చెందిన భాను ప్రసాద్ మరియు చందు అను ఇద్దరు వ్యక్తులను వెనుక నుండి ఢీకొట్టగా వారి ఇరువురికి తీవ్రమైన రక్త గాయాలులయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చౌటుప్పల్ పోలీసు వారు,వారి ఫిర్యాదు మేరకు అట్టి డ్రైవర్ పై కేసు నమోదు చేసి తేదీ 28.01.2025 న లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ మాట్లాడుతూ రోడ్ల పై వాహనాలు నడుపు డ్రైవర్ లు ఎవ్వరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే అటువంటి వారిపై పోలీస్ వారు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని పత్రికాముఖంగా తెలియ చేశారు.

# గ్రీవిన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి...

**- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి. జనవరి 27, (నిజం న్యూస్).హబూబాద్ జిల్లాలోని కలెక్టరేట్లోసోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారి కలిసి సంబంధిత జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులు తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులలోకేసముద్రం మండలం కల్వల గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో త్రాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని పాఠశాలకు బోర్ సాంక్షన్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.కేసముద్రం మండలం తౌర్య తండా కు చెందిన వాంకుడొతు గణేష్ కారోబార్ గా గత మూడు సంవత్సరాలుగా తాత్కాలికంగా పనిచేయుచున్నానని గత ఎనిమిది నెలలుగా వేతనం అందక కుటుంబం గడవడం ఇబ్బందిగా ఉందని పాత బకాయిలతో పాటుగా నెలవారీ వేతనాన్ని సమయానికి ఇప్పించేందుకు దరఖాస్తు చేసుకున్నారు.గార్ల మండలం సీతంపేట కు చెందిన గుమ్మడి రాజు తన అన్న గుమ్మడి మహేష్ స్థానిక మండల ఎం.పి.డి.ఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తూ ఈ మధ్య కాలంలో అకారణంగా మరణించాడని తన తల్లిదండ్రులు తనపై ఆధారపడినందిన అట్టి ఉద్యోగం తనకు ఇప్పించాలని కోరారు.ఈ విధంగా వివిధ సమస్యలపై మొత్తం ( 165 ) దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, సిపివో సుబ్బారావు, ఏ.డి సర్వే ల్యాండ్ అధికారి నరసింహా మూర్తి,డి.పి.ఓ హరిప్రసాద్,గ్రాండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, డి.ఎం సివిల్ సప్లై అధికారి కృష్ణ వేణి, ఎల్.డి.యం ఆర్.సత్యనారాయణ మూర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# పాకాల ఏటిలో ముసళ్ళ కలకలం



బయ్యారం:జనవరి. 27.(నిజం చెపుతాం )బయ్యారం మండల కేంద్రానికి సమీపంలో బయ్యారం-కొరవి మండల సరిహద్దు,ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారి పాకాల ఏరు బ్రిడ్జి కింద నీటిలో రెండు మొసల్లు తచ్చాడుతూ కనిపించినట్లు స్థానికులు తెలిపారు.సోమవారం అటుగా వెళ్లిన మత్స్యకారులకు ఏటిలో రెండు మొసళ్లను చూసినట్లు తెలిపారు.దీనిపై సరిహద్దు గ్రామ ప్రజలు ఏటిలో చేపలు పట్టేందుకు కానీ, పశువులను తోలుక వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోని ఏటిలో దిగకుండా ప్రమాద బారిన పడకుండా ఉండాలని వారు తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కూలీల శ్రమను దోచుకుంటున్న
# ఇటుక బట్టీల వ్యాపారులు.3.

## - అర్ధరాత్రి పూట బయ్యారం పెద్ద చెరువు నుండి ఇటుకల తయారీ మట్టిని తోలుతున్న ట్రాక్టర్లు...



- ఇటుక బట్టీలకు మట్టిని తోలాలి అంటే మైనింగ్ శాఖ, నీటిపారుదల శాఖలు అనుమతులు ఇవ్వాలి.
- ఇటుక బట్టీలను కాల్చడానికి బయ్యారం రిజర్వ్ ఫారెస్ట్ నుండి అర్ధరాత్రి దొంగతనంగా ట్రాక్టర్లతో కట్టెలను తోలుకుంటున్న ఇటుక బట్టీల యజమానులు.
- ఒక్కరికో, ఇద్దరీ కో భూమి యజమానులైన కోయ, గిరిజనులకు పేరుపై అనుమతులను తీసుకుంటున్న గిరిజనేతరులు.
- వారి లైసెన్సలు, అనుమతుల మీదనే మిగతా ఇటుక బట్టీలను పెడుతూ కోట్ల రూపాయలు దండుకుంటున్న గిరిజనేతరులు.
- కోట్లాది రూపాయలతో ఇటుక బట్టీల వ్యాపారం నడుస్తున్న చోద్యం చూస్తున్న సంబంధిత జిల్లా అధికారులు.
- ఒక్కొక్క ఇటుకను ఆరు రూపాయల నుండి ఏడు రూపాయల వరకు అమ్ముకుంటున్న ఇటుక బట్టీల యజమానులు.
- ఒక్కొక్క ఇటుక బట్టిల నుండి లక్ష ఇటుకలు మొదలుకొని ఐదు లక్షల ఇటుకల వరకు కాల్చి తీస్తున్న బట్టిల యజమానులు.
- పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఈ బట్టిల యాజమాన్యాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోరా?.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 27, (నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లాలోని పలు మండలాలలో ముఖ్యంగా బయ్యారం మండలంలోని కొత్తపేట, సత్యనారాయణపురం, అందనాలపాడు మొదలుకొని ఇల్లందు శివారు వరకు రోడ్డు పక్కన వెలిసిన గిరిజనేతరులు పెట్టిన ఇటుక బట్టీల వ్యాపారం మూడుపూవులు, ఆరుకాయల్లాగా వర్ధిల్లుతుంది. ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి కొడుతున్న సంబంధిత శాఖల అధికారులు మిన్నకుండటంలో అంతర్యం ఏమిటని పలు గ్రామాలలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. 1/70 యాక్ట్ ఉన్నప్పటికిని గిరిజనులకు సంబంధించిన భూములను లీజుకు తీసుకొని ఇటుక బట్టీలు పెడుతున్న గిరిజనేతురులు. 1/70 యాక్ట్ ఈ గిరిజనేతరులకు ఉండదా? 1/70 యాక్ట్ ఉన్న ఇంత పెద్ద మొత్తంలో గిరిజనేతరులు కోయ, గిరిజనుల పంటలు పండే విలువైన భూములను లీజుకు తీసుకొని కొద్ది మొత్తంలో డబ్బులు వీరికి ఇచ్చి కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్న వీరిపై ప్రభుత్వం, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. బట్టీలు కాలుస్తున్నప్పుడు పెద్ద మొత్తంలో పొగ లు ఆకాశాన్ని అంటే విధంగా రావడం చుట్టూ రెండు మూడు కిలోమీటర్ల దూరం ఆ పొగ చుట్టుకోవడం ఆ పొగతో పాటు వరిపొట్టు కాల్చడం వల్ల వచ్చే "నుసి"పొగ పీల్చడం వలన బట్టిలలో పనిచేసే కూలీలకు కానీ, నేషనల్ హైవే మీద వెళ్లే ప్రయాణికులకే కానీ తీవ్రమైన రోగాల పాలు అవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకపక్క రిజర్వ్ ఫారెస్ట్ లో అర్ధరాత్రి పూట కర్రలను తోలుకొచ్చి తమ బట్టి ల వద్ద డంపు చేసుకుంటున్నా చూసి చూడనట్లు వదిలేస్తున్న ఫారెస్ట్ అధికారులు. ఇన్ని శాఖలను మేనేజ్ (మోసం) చేస్తున్న ఈ గిరిజనేతరుల వ్యాపారం కొన్ని కోట్ల రూపాయలతో నడుస్తుంది. ఇందులో ఏ ఏ శాఖల వారికి ఎంత పెద్ద మొత్తంలో అందుతుందో ఊహకందని విషయం. ఒకవైపు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, సంబంధిత శాఖల అనుమతులు లేకుండా, ఇటుకల తయారీ మట్టిని అర్ధరాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా తమ బట్టి ల వద్దకు చేరుస్తున్న, ఫారెస్ట్ నుండి బట్టీలను కాల్చడానికి రాత్రికి రాత్రి కర్రలను సరఫరా చేస్తున్నా సంబంధిత శాఖలు చోద్యం చూస్తున్నాయే తప్ప, ఇక్కడ ఏ డిపార్ట్మెంట్ కు సంబంధించి ఆ డిపార్ట్మెంట్ కు ఆమ్యామ్యాలు అందుతున్నంతవరకు ప్రతి డిపార్ట్మెంట్ లోని పెద్దలు నాకెందుకులే అనే పరిస్థితిలో ఉన్నారంటే అతిశయోక్తి కాదు. వీరికి (అధికారులకు )ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన, ప్రజలు రోగాలపాలై ప్రాణాలు గాల్లో కలిసిపోయి న పట్టదు. ఇకనైనా సంబంధిత శాఖలవారు ఈ గిరిజనేతరులు పెట్టిన ఇటుక బట్టీలపై కనీసం దాడులు చేస్తారో? చేయరో? వేచి చూద్దాం.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



వేలేరు జనవరి 27(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలములోని కన్నారం గ్రామము ఆమ్లెట్ ఇచ్చుల్లపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా అక్కన్నపేట మండలం ఎంఎస్పి అధ్యక్షులు జన్నె రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ గ్రామ అధ్యక్షులు మిడిదొడ్డి రమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, ఉపాధ్యక్షులుగా మిడిదొడ్డి శ్రీధర్, రెండవ ఉపాధ్యక్షులు దేవునూరి సాయిచంద్, ప్రధాన కార్యదర్శి రుద్రరపు నవీన్ , సంయుక్త ప్రధాన కార్యదర్శి కోలుగూరి సుదీర్ కుమార్, సంయుక్త కార్యదర్శి మిడిదొడ్డి సాహిత్, ప్రచార కార్యదర్శి నీలం రామకృష్ణ,కోశాధికారి మిడిదొడ్డి గోపిచంద్, సంస్కృతిక కార్యదర్శి మిడిదొడ్డి నితిన్, కార్యవర్గ సభ్యులు కొలుగూరి లింగయ్య, మిడిదొడ్డి సారయ్య, కోరం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులలో తనిఖీలు....

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 27, (నిజం న్యూస్) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ , ప్రోగ్రాం అధికారిడాక్టర్ సారంగం ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ సత్య సాయి హాస్పిటల్, నిఖ్మ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ హాస్పిటల్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి హాస్పిటల్ లో వారు అంధించే సేవలకు తీసుకునే రుసుముల పట్టికను అందరికీ తెలిసే విదముగా ప్రదర్శించ లేనందులకు అంతేకాకుండా ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రముగా వుండడం మూలముగా, ఆసుపత్రి యజమాన్యం పైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తు నోటీసులు ఇవ్వడం జరిగింది. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, యాజమాన్యాలు విధిగా దరల పట్టికను ప్రదర్శించాలని, బయో మెడికల్ వేస్ట్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికేట్ లు, ఆసుపత్రి లో పనిచేసే డాక్టర్ల పేర్లను బోర్డు పైన ప్రదర్శించాలని, సిబ్బందికి సంభందిచిన సర్టిఫికట్ లను విధిగా తనిఖీ అధికారులకు చూపించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంభందించిన పరికరాలనుఅమర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. నిఖ్మా హెల్త్ కేర్ ఆసుపత్రి లో రికార్డుల నిర్వహణ సరిగా లేనందున నోటిస్ లు జారీ చేశారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డులు, పెట్టాల్సిందిగా ఆదేశించారు. ఫామ్ బిఎఫ్, ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-ఎఫ్, లు ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ తనికీలలో వైద్యాధికారి వెంట ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి. రాజు, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న స్వాతి



వరంగల్ ప్రతినిధి జనవరి 26 నిజం చెప్తాతా%శీ%వరంగల్ పర్వతగిరి మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల అండ్ కళాశాల పర్వతగిరి లో విధులు నిర్వహిస్తున్న వైస్ ప్రిన్సిపాల్ స్వాతి 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి చేతుల మీదుగా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న స్వాతి మాట్లాడుతూ నన్ను జిల్లా ఉద్యమ ఉపాధ్యాయ బెస్ట్ టీచర్ అవార్డుగా గుర్తించి నాకు అవార్డు అందించిన కలెక్టర్ కు మా యొక్క ప్రిన్సిపాల్ అపర్ణకు తోటి ఉపాధ్యాయ బృందం కు కృతజ్ఞతలు తెలిపినారు. వైస్ ప్రిన్సిపల్ స్వాతి జిల్లా ఉపాధ్య ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణి వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి బిర్రు కరుణాకర్ పసునూరి భాస్కర్ అశోక్ మేకరి మల్లికార్జున్ సింగారపు గోపాల్ మజ్జిగ అనిల్ పసునూరి విద్య లావణ్య పేరెంట్స్ కమిటీ తదితరులు వైస్ ప్రిన్సిపాల్ స్వాతికి శుభాకాంక్షలు తెలియజేశారు

# పిడిఎస్యు జిల్లా జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ...

బయ్యారం :జనవరి. 27.(నిజం చెపుతాం ) జనవరి 31వ తేదీన మహబూబాద్ పట్టణంలోని టి.పి.టి.ఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ బయ్యారం మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా పి. డి. యస్.యు జిల్లా నాయకులు సిద్దు మాట్లాడుతూ శాస్త్రీయ విద్యాసాధనకై, సమ సమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిస్తూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులపై పోరాడుతున్న విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్యు విద్యార్థి అమరవీరుల ఆశయబాటలో పయనిస్తూ సామాజిక పోరాటాల్లో భాగస్వామ్యం అవుతుంది. జిల్లాలో ఏర్పడిన నాటినుండి జిల్లాలోని ప్రభుత్వ విద్యారంగంపై పాలకులు, ప్రభుత్వ అధికారులు సవితి తల్లి ప్రేమను చూపిస్తున్నారు. సంక్షేమ హాస్టల్స్ సమస్యలకు నిలయాలుగా మారగా జూనియర్, డిగ్రీ కళాశాలలు గాలిలో దీపంగా మిగిలాయి. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దొపిడికి అడ్డు అదుపు లేకుండా పోయింది. పిండి కొద్ది రొట్టెల ఎంత డబ్బు ఉంటే అంత విద్య అంటూ విద్యాసంస్థల ప్రవర్తిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణకై, వాటిలోని సమస్యలను పరిష్కరించలని, కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ ఫీజుల దోపిడీలను నిలువరించాలని ఉద్యమాలను నిర్వహిస్తుంది. ఈ క్రమంలో సంస్థగతంగా కార్యక్రమాలను




సమీక్షించుకునేందుకు ఈనెల 31వ తేదీన మహబూబాద్ పట్టణంలోని టీపీటీఎఫ్ కార్యాలయం నందు జిల్లా జనతల్ కౌన్సిల్ ని నిర్వహించుకోబోతుంది. ఈ జనరల్ కౌన్సిల్ ని జిల్లాలోని ప్రగతిశీల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినేష్, మహేందర్, స్రవంతి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ చోరీ...

బయ్యారం:జనవరి. 27.(నిజం చెపుతాం )బయ్యారం మండలంలోని భీమ్లా తండా పంచాయతీ పరిధిలో రైతుల పంట పొలాలకు విద్యుత్తు లైను అమర్చే క్రమంలో ట్రాన్స్ఫార్మర్ ను విద్యుత్ అధికారులు గత రెండు రోజుల క్రితం తెచ్చి నిర్మాన పనులు చేస్తుండగా, ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి దానిలోని కాపర్ వైరు చోరీ చేసి దొంగిలించినట్లు రైతులు సోమవారం తెలిపారు .దీనితో విద్యుత్ శాఖ కు 2 లక్షల రూపాయలు ఆర్థిక నష్టం చేకూరినట్లు సమాచారం. నోటి దగ్గర కు వచ్చిన పంటకు నీటి సౌకర్యం కల్పించేందుకు రైతులు చేసే ప్రయత్నం దొంగలు వల్ల రైతులకు నష్టం చేకూరింది. కావాలనే అక్కడి రైతులకు పడని వారు చేశారా...లేక దొంగలు కావాలనే చేశారా అనేది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.



# బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న పి అపర్ణ



వరంగల్ ప్రతినిధి జనవరి నిజం 16 చెప్తాతా%శీ% వరంగల్ పర్వతగిరి కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల అండ్ కళాశాల పర్వతగిరి లో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ పి.అపర్ణ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాదులో గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి అలుగు వర్షిని చేతుల మీదుగా బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకోవడం జరిగింది. మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద దేవి చేతుల మీదుగా బెస్ట్ ఆఫ్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి అపర్ణ మాట్లాడుతూ బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు ఎంపికైన సందర్భంగా గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి అలుగు వర్షిని కి మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణి వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి బిరుదు కరుణాకర్ అశోక్ మేకరి మల్లికార్జున్ సింగారపు గోపాల్ మజ్జిగ అనిల్ పసునూరి భాస్కర్ పసునూరి శ్రీవిద్య లావణ్య పేరెంట్స్ కమిటీ తదితరులు ప్రిన్సిపాల్ మేడంకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# దొంగలను పట్టుకొని రిమాండ్ కు తరలించిన ఎస్ఐ.తిరుపతి

బయ్యారం:జనవరి. 27.(నిజం చెపుతాం)బయ్యారం మండల పరిధిలోని చొక్లతండా గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తి పాటలకు ఉపయోగించేటటువంటి ఆంప్లిఫైరు ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగిలించినారని స్తానికుల పిర్యాదు తో కేసు నమోదుచేసినట్లు ఎస్ ఐ తిరుపతి తెలిపారు.ఈ సందర్భంగా గుడిలో ఆంప్లీఫైర్. సుమారు 15 వేల రూపాయల వరకు ఉంటుందని ,ఈనెల 20 న శోక్లాతండా గ్రామానికి చెందిన ఆంగోత్ రమేష్ ఫిర్యాదు మేరకు బయ్యారం ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగించగా, సోమవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో బయ్యారం మెయిన్ రోడ్ లోని రామాలయం గుడి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు తమ ద్విచక్ర వాహనంపై ఒక ఆంప్లిఫైరు తీసుకొని



వెళ్లుచుండగా వాళ్ళని ఆపి విచారించగా వారు శోక్లా తండ గ్రామంలో దొంగతనం చేసిన ఆంప్లిఫైరు ను బయ్యారంలో ఎవరికైనా అమ్ముకోవాలని ప్రయత్నం చేయబోతున్నట్లు, జగినీ తండా గ్రామానికి చెందిన అజ్మీర వీరన్న , బాలాజీ పేటకు చెందిన ధరావత్ ప్రవీణ్ లను అదుపులో తీసుకొని బయ్యారం ఎస్సై విచారించగా వారు చేసిన నేరమును ఒప్పుకున్నట్లు తెలిపారు .అజ్మీర వీరన్న గతంలో ఉప్పలపాడు హైస్కూల్ పాఠశాలలో 75 ఇంచుల గోడ టీవీ ను కూడా వారే దొంగతనం చేసి, హైదరాబాదులో గుర్తుతెలియని వ్యక్తికి అమ్మి ఆ డబ్బులు జల్సాలకు వాడుకున్నట్లు నిందితులు నేరము ఒప్పుకున్నారని తెలిపారు. బయ్యారం ఎస్సై వారి ఇద్దరి వద్ద నుండి ఒక ఆంప్లిఫైరు , ఒక ద్విచక్ర వాహనం ను స్వాధీన పరుచుకొని ఇరువురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు బయ్యారం తిరుపతిని సిబ్బంది మోహన్, వెంకటేశ్వర్లు,బాబు లను సిఐ రవికుమార్ అభినందించారు.

# పట్టణంలోని గిరిజన బాలుర హాస్టల్

## వార్డెన్ పై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇచ్చిన వార్డెన్...

– సోమవారం "నిజం" పత్రిక ప్రతినిధులు గిరిజన బాలుర హాస్టల్ ను సందర్శించి వాస్తవాలను తెలుసుకోవడం జరిగింది.

– మధ్యాహ్నం 1:30 గంటలకు అక్కడికి వెళ్లి విద్యార్థులతో కలిసి" నిజం" ప్రతినిధులు భోజనంచేయడం జరిగింది.

– సొంత ఇంటిలో కంటే రుచికరమైన వంటలను వండిన ఆయాలు.

– భోజనాలలో మీ వార్డెన్ ఏమైనా లోపాలు చేస్తున్నారా? అని విద్యార్థులను అడగగా అదేమీ లేదు సార్, వార్డెన్ మాతోనే కలిసి అన్నం తింటాడు అని విద్యార్థులు చెప్పడం జరిగింది.

– ఇంకా కొన్ని విషయాలపై వచ్చిన ఆరోపణలపై అడగగా విద్యార్థులు, ఆయాలు వాటన్నింటినీ కొట్టిపారేశారు.

– వారంలో రెండుసార్లు నాన్ వెజ్ పెడతాడని, అన్ని విధాలుగా మాకు ఇంట్లో ఉన్న విధంగా ఉంటుందని విద్యార్థులు "నిజం" ప్రతినిధులకు తెలిపారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 27, (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని గిరిజన బాలుర వసతి గృహం వార్డెన్ పై వచ్చిన ఆరోపణలు ఆధార రహితమని హాస్టల్ విద్యార్థులు "నిజం" పత్రిక ప్రతినిధులకు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో నిజం ప్రతినిధులు హాస్టల్లో సందర్శించి నిజా నిజాలను తెలుసుకోవడం జరిగింది. అలాగే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం కూడా చేయడం జరిగింది. వార్డెన్ పై"నిజం" ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు



ఇచ్చిన విద్యార్థులు. తమ వార్డెన్ పై నిరాధారమైన ఆరోపణలు చేశారని విద్యార్థులు అన్నారు. కిచెన్ తో సహా పరిసరాలన్నీ ఎంతో శుభ్రంగా ఉన్నాయి. వారానికి రెండుసార్లు నాన్ వెజ్ పెడతాడని, మమ్ములను తన సొంత పిల్లలాగా చూసుకుంటాడని, అర్ధరాత్రి కూడా వచ్చి హాస్టల్లో చెక్ చేసి వెళ్తాడని, అవసరమైతే రాత్రిపూట కూడా హాస్టల్లోనే పడుకుంటాడని విద్యార్థులు "నిజం" ప్రతినిధులకు తెలిపారు.

# చర్లపల్లి సిసి రోడ్ల నిర్మాణం ప్రారంభించిన సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి



బయ్యారం:జనవరి. 27.(నిజం చెపుతాం )బయ్యారం మండలం చర్లపల్లి గ్రామపంచాయతీలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సోమవారం ఎన్జిఆర్ఈజిఎస్ నిధుల నుండి 4లక్షల రూపాయలు విలువ గల 104 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణాలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,చెరుకుపల్లి నర్సయ్య,రావుల సందీప్, ఏనుగుల రాకేష్, మహబూబాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు సురేష్, కారం మల్లయ్య,సారయ్య,ఇతర కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పీజీ అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్రియ గిరిజన వర్సిటీ

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా): ఆంధ్రప్రదేశ్ గిరిజన సెంట్రల్ యూనివర్శిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ) కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైంది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ వివరాలను యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ వెల్లడించారు. ప్రవేశాలకు సంబంధించి ప్రవేశపరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహిస్తుందని తెలిపారు. కోర్సుల వివరాలు%శొ%స్కూల్ ఆఫ్ సైన్స్ః ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ బొటనీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ జీయాలజీ...స్కూల్ ఆఫ్ హ్యూమనిటీస్ అండ్ సోషల్ సైన్స్ః మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్, ఎంఏ సోషియాలజీ, ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ ట్రైబల్ స్టడీస్, ఎంఏ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్, ఎంఏ జాగ్రఫీ, ఎంఏ ఎకనామిక్స్.స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ః ఎంబీఏ, బిజినెస్ మేనేజ్‌మెంట్, కామర్స్, టూరిజం అండ్ హాస్పటల్టీ మేనేజ్‌మెంట్ వంటి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు... అర్హతలు%శొ%డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు.. డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసేవారు దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్న ఈ పరీక్షల్లో అర్హులైన అభ్యర్థులకు మాత్రమే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో చేరేందుకు అవకాశం ఉంటుంది. తక్కువ ఫీజులతో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నది. కామన్ యూనివర్శిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీయూసెట్) ద్వారానే ప్రవేశాలు జరుగును. దరఖాస్తు విధానం %శొ%.పరీక్ష ఫీజు...జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీ అభ్యర్థులకు రూ.200, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.100 ఉంటుంది. ఈ వెబ్‌సైట్‌ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.%ఠ్ట్రజూం://ఒఒఒ.ఈఖ.ఖఏ.అఅ/ , ఠ్ట్రజూం://వఇఖఎం.ఈఖ.ఖఏ.అఅ/జఖజు-ా+%/చివరి తేదీ..ఫిబ్రవరి 1 తేదీ రాత్రి 11.50 గంటల వరకు దరఖాస్తుచేసుకొవచ్చు. అప్లికేషన్ ఫీజు మాత్రం ఫిబ్రవరి 2 తేదీ రాత్రి 11.50 గంటల వరకు చెల్లించవచ్చు. ఫిబ్రవరి 3 తేదీ రాత్రి 11.50 గంటల వరకు తప్పులు ఏమైనా ఉంటే సరిచేసుకోవచ్చు. ప్రవేశపరీక్షలు మార్చి 13 నుంచి మార్చి 31 మధ్య జరుగుతాయి. పరీక్ష కేంద్రాలు%శొ%అనంతపురం, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు,




మచిలీపట్నం, నంద్యాల, నరసరావుపేట, నెల్లూరు, ఒంగోలు, ప్రొద్దుటూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, సూరంపాలెం, తాడేపల్లిగూడెం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాల్లో ప్రవేశ పరీక్ష కేంద్రాలుగా ఉంటాయని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెల్లడించారు.

# జిల్లా ఎస్పీగా బిందు మాధవ్ బాధ్యతల స్వీకరణ..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 27: -..కాకినాడ జిల్లా నూతన సూపరింటెన్డెంట్ఆఫ్ పోలీస్ అధికారిగా జి బిందు మాధవ్ బాధ్యతలు చేపట్టారు. కర్నూల్ జిల్లా ఎస్పీగా ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించి బదిలీపై కాకినాడ జిల్లాకు వచ్చిన బిందు మాధవ్ సోమవారం కాకినాడలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న అనంతరం మీడియాతో బిందు మాధవ్ మాట్లాడారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తానని, అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో శాంతి భద్రతలను పూర్తిస్థాయిలో అదుపులో ఉంచేందుకు అన్ని చర్యలు చేపడతానని మహిళల భద్రతకు ప్రత్యేక కార్యాచరణలు రూపొందిస్తామని బిందు మాధవ్ తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేయకుండా ప్రత్యేక చర్యలు చేపడతానని ప్రజల, భద్రత రక్షణకి ముందుకు సాగుతానన్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్పీకి పలువురు పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు.

# కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ 2025-26 సమీక్ష నిర్వహించాలి

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 27:-... కాకినాడ నగర పాలక సంస్థ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారి ప్రభుత్వ ప్రతినిధుల సమక్షంలో అఖిలపక్షంతో సమీక్షా సమావేశం నిర్వహించాలని పౌర సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. గత ఏడాది జూలై (15.7.2024 ఆర్ సి నెం. 3878/2024/సి2 పిర్యాదు నెం. కె కె డి 202407154184) లో గ్రీవెన్స్ ద్వారా కోరిన సందర్భంలో అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల అఖిలపక్షంతో సమీక్షా సమావేశం ఏర్పాటుకు అంగీకరించారని ఇదే విషయాన్ని డిసెంబర్ లో మరోసారి గ్రీవెన్స్ అర్జీ దాఖలు చేయగా సంక్రాంతి ముందు నిర్వహిస్తామని తెలిపినప్పటికీ కార్యాచరణ జరగ లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యదర్శిగా వున్న ముద్దాడ రవిచంద్ర గతంలో ఇక్కడ ప్రత్యేక అధికారిగా వున్న హయాంలో కార్పోరేషన్ ప్రత్యేక అధికారిగా అఖిలపక్షం నిర్వహించి రాజకీయ పార్టీల ప్రజా సంఘాల వివిధ వర్గాల అభిప్రాయాలు సూచనలు సలహాలు స్వీకరించి ప్రగతి అజెండాతో బడ్జెట్ రూపకల్పన చేసేవారన్నారు. పాలక వర్గం లేనందున అదే రీతిగా సమావేశం నిర్వహణ చేయాలని ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో కోరడం వలన కలెక్టర్ అంగీకరించిన దృష్ట్యా సమావేశం తేదీ ప్రకటిస్తామని కార్పోరేషన్ యంత్రాంగం జవాబు ఇచ్చి 5నెలలు అయినప్పటికీ కార్యరూపం దాల్చ లేదన్నారు. మూడేళ్లుగా కార్పోరేషన్ పాలక వర్గం లేకుండా రెండేళ్లుగా ఆరుగురు కమీషనర్లు నలుగురు ప్రత్యేక అధికారులు మారినప్పటికీ పౌర సౌకర్యాల ప్రగతి కోసం ప్రజల అభిప్రాయాలు స్వీకరించే సమీక్షా సమావేశం చేపట్టలేదన్నారు. 2025-26 బడ్జెట్ సందర్భంగా అఖిల పక్ష సమీక్షా సమావేశం నిర్వహించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు. జిల్లాకు చెందిన ఏకైక మంత్రి డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జిల్లాఇన్ ఛార్జ్ మున్సిపల్ మంత్రి పి నారాయణ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వర రావు రూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వర రావు ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ శాసనమండలి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మున్నగు



చట్టసభల ప్రజాప్రతినిధులు వున్నప్పటికీ జిల్లా కేంద్రంలో ప్రగతి అజెండా గురించి సమీక్షా సమావేశం నిర్వహించే ఏర్పాటు పట్ల ప్రభుత్వానికి తగిన శ్రద్ధ లేకపోవడం దురదృష్టకరంగా వుందన్నారు. సినిమారోడ్ లోని కార్పోరేషన్ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద.. అఖిలపక్షం నిర్వహిస్తామని తెలిపిన హామీ పత్రం తో దూసర్లపూడి రమణ రాజు.

# మనోజ్ మేఘారెడ్డి ల వివాహ వేడుకకు సియం చంద్రబాబు నాయుడును ఆహ్వానించిన నల్లమిల్లి కుటుంబం



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (ఉండవల్లి): అనవర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహాలక్ష్మి దంపతుల తనయుడు, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ వివాహ వేడుక హైదరాబాద్ జూబ్లీహిల్స్ జెఆర్సి కన్వెన్షన్ విష్పార్ వ్యాలీ లో ఫిబ్రవరి 8 వ తేదీన ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గిరి ప్రకాష్ రెడ్డి సుమ దంపతుల కుమార్తె సుమేఘరెడ్డితో వేడుక జరగనున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, ఆయన నివాసమైన ఉండవల్లిలో నల్లమిల్లి కుటుంబ సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహాలక్ష్మి దంపతులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి సత్యవతి, యువ నాయకులు (వరుడు) నల్లమిల్లి మనోజ్ రెడ్డి, డాక్టర్ నల్లమిల్లి సనాతని లు కలసి పెళ్లి శుభలేకను అందించి, పెళ్ళికి హాజరు కావాలని ఆంధ్రప్రదేశ్ సియం చంద్రబాబు నాయుడును వినయ పూర్వకంగా కోరారు.

# యంగ్ మైండ్స్ సంస్థ ద్వారా చిరు సత్కారం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 27:-... యంగ్ మైండ్స్ రేపటి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ, జిల్లా సైన్స్ అధికారి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయినా మైలపల్లి శ్రీనివాస్ వినిల్ దంపతులను యంగ్ మైండ్స్ సభ్యులు స్థానికంగా కాకినాడ యందుగల ఫంక్షన్ హాల్ లో చిరు సత్కారం చేశారు : ఈ సందర్భంగా యంగ్ మైండ్స్ సంస్థ ఫౌండర్ వాకాడ వెంకటరమణ, చిన్న మాస్టర్ మాట్లాడుతూ శ్రీనివాస్ వినిల్ ప్రయోగాత్మక బోధనలో దిట్ట అని వారి చేతుల మీదుగా ఎంతోమంది విద్యార్థులను రాష్ట్ర మరియు జాతీయ సైన్స్ ఫెయిర్ లకు ఎంపిక అయి విజయాలు సాధిస్తున్నారని, మరియు యంగ్ మైండ్స్ సంస్థకు వినీల్ సైన్స్ కోఆర్డినేటర్ గా సేవలు అందిస్తున్నారని కొనియాడారు, శ్రీనివాస్ వినిల్ దంపతులకు యంగ్ మైండ్స్ సంస్థ ద్వారా చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ మైండ్ సంస్థ జనరల్ సెక్రటరీ టీవీవీ బాపిరాజు, యంగ్ మైండ్స్



స్పైస్ కోఆర్డినేటర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు, కౌసల్ కోఆర్డినేటర్ కేసరి శ్రీనివాసరావు, చేయూత సంస్థ అధ్యక్షులు ఎం. రవికుమార్, ఊపిరి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ రవి వర్మ రాజు, పెదపూడి ఎం.ఈ.ఓ. శ్రీ సత్యనారాయణ, చింతా నారాయణ మూర్తి, నక్కా వెంకటేశ్వరావు, నారాయణమూర్తి,రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 27 :-..కాకినాడ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్న బిందు మాధవ్ ఐపీఎస్ సోమవారం సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న ఎస్పీ బిందు మాధవ్ కు ఆలయ ఈవో బల్ల నీలకంఠం స్వాగతం పలికారు. అనంతరం భీమేశ్వర స్వామిని,బాలా త్రిపురసుందరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నంది మండలం వద్ద వేద స్వస్తి పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో బిందుమాధవ్ కర్నూల్ నుండి కాకినాడకు ఎస్పీకే బదిలీపై వచ్చారు. పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు,సీ. ఐ కృష్ణ భగవాన్,ట్రాపిక్ ఎస్. ఐ అడపా గరగారావుకు పాల్గొన్నారు

# మానవతా దృక్పథంతో వ్యవహరించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్

బాపట్ల ( నిజం చెపుతాం)నడవలేని స్థితిలో విల్ చైర్ లో వచ్చిన అర్జీ దారుడి వద్దకే వెళ్ళి సమస్యను అడిగి తెలుసుకొన్న ఎస్పీజిల్లా ఎస్పీ స్పందించిన తీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన అర్జీదారులుఅర్జీ దారుల పట్ల సహృదయ భావనతో వ్యవహరించిలి–జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్అర్జీ దారుల పట్ల సహృదయభావనతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులకు సూచించారు. జనవరి 27న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. గత నెల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న బాపట్ల జిల్లా ఈపురుపాలెం గ్రామానికి చెందిన మురళి ప్రసాద్ అను వ్యక్తి నడవలేని స్థితిలో ఉండి విల్ చైర్ పై తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చినాడు. అతడి పరిస్థితిని పోలీస్ అధికారుల ద్వారా తెలుసుకున్న ఎస్పీ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ క్రింద ఉన్న అర్జీ దారుడి వద్దకు స్వయంగా వెళ్లి యోగ క్షేమాలు, శస్త్ర చికిత్స గురించిన వివరాలు అడిగి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అతని సమస్యను కూలంకషంగా విని ఇచ్చిన అర్జీని పరిశీలించారు. చట్ట పరిధిలో సమస్య పరిష్కరానికి కృషి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇతర శాఖ అధికారులతో సమన్వయంతో వ్యవహరిస్తూ సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ స్పందించిన తీరుపట్ల అర్జీ దారులు హర్షం వ్యక్తం చేశారు. అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరిధిలో సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీ దారుల పట్ల సహృదయ భావనతో వ్యవహరించినప్పుడే వారి సమస్య, వారు పడే ఆవేదన మనకు అర్థం అవుతుందన్నారు. అప్పుడే వేగంగా స్పందించి వారి సమస్యలు పరిష్కరించగలమన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలు నిర్ణిత గడువులోగా పరిస్కారం చూపాలన్నారు. అర్జీ దారుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు. ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కరానికి మొత్తం 51 అర్జీలు వచ్చినాయి. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్.ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పల్లం సరోజిని





బాపట్ల ( నిజం చెప్ఌతాం ) బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం కొండుబోట్ల వారిపాలెం గ్రామంలో ఈనెల 21 నుండి 31 వ తారీకు వరకు నిర్వహిస్తున్న పశువులు ఆరోగ్య శిబిరం లో డాక్టర్ సాహిత్య ,డాక్టర్ కృష్ణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల మహిళా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ , తెలుగు యువత అధ్యక్షుడు ఉమ్మారెడ్డి వెంకటేష్ మరియు గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా పల్లం సరోజిని మరియు అధికారుల చేతుల మీదగా పాడి రైతులకు,పశు వులకు సంబంధించిన మందులు పంపిణీ కార్యక్రమం జరిగినది

# గడువులోగా అర్జీలను పరిష్కరించాలి..

**- జేసీ రాహుల్ మీనా..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 27: – ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జే వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా



శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కొ గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 364 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన వినతులుపై శాఖ వారిగా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని ఆయన అధికారులను ఆదేశించారు. తప్పనిసరిగా అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# జిబిఆర్ విశ్రాంత ప్రిన్సిపాల్ వాకా పేరి రెడ్డి కి అశ్రునివాళి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి) జనవరి27నిజంచెపుతాము,న్యూస్ జిబిఆర్ డిగ్రీ కళాశాల కువిశేషమైన సేవ సేవలు అందించి 1980 నుండి 2001 వరకు డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకునిగా 2002 నుండి 2008 వరకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా తమ యొక్క విశేషమైన సేవలను అందించి 2008వ సంవత్సరంలో వాక పేరి రెడ్డి గారు రిటైర్ అవ్వడం జరిగింది, ఈయనకు భార్య కరుణ( హౌస్ వైఫ్ )కుమారుడు, కోడలు– కృష్ణ చైతన్య –మైతిలి, కుమార్తె– అల్లుడు, శిల్ప ,విజయభాస్కర్ వీరంతా సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులుగా బెంగళూరులో పనిచేయుచున్నారు ఈయన కు 75 సంవత్సరముల వయసు స్వగ్రామం తెనాలి ఈయన బెంగళూరు కుమారుడి ఇంటి వద్ద ఈనెల 24 ఆకస్మిక గుండెపోటుతో మరణించగా 25 వ తారీకున తెనాలిలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది . వీరి ఆత్మకు శాంతి చేకూరాలని జిబిఆర్ కళాశాల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి కొండబాబు ,గవర్నింగ్ బాడీ మెంబర్ గొలుగూరి రామారెడ్డి ,రిటైర్డ్ ప్రిన్సిపాల్ లు బి రత్నారెడ్డి ,జి జగన్నాథరెడ్డి, ఎస్వీ గంగరాజు ,మల్లిడి ఉమా వెంకటరెడ్డి ,మల్లిడి రామారెడ్డి జిబిఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్లు డివిఆర్ఏ పాపిరెడ్డి ,కే హరినాథ రెడ్డి ,డిగ్రీ రిటైర్డ్ సూపర్డెంట్ బి ఎస్ ఆచారి రిటైర్డ్ డిగ్రీ ల్యాబ్ అసిస్టెంట్ డాక్టర్ ఎం కృష్ణారెడ్డి ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పీ అబ్బాయి రెడ్డి ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి ,స్కూల్స్ డీన్ జి హరిప్రసాద్ మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆయన ఫోటోకు పూలమాలలు వేసి, మౌనం పాటించి ,నివాళులు అర్పించడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన కళాశాలకు చేసిన మంచి పనుల గురించి ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవడం జరిగింది అనంతరం జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సెలవు ప్రకటించడం జరిగినది.



# చేపల మార్కెట్ సమస్యలు పరిష్కారం చేయాలి...

**- ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల మత్స్య కార్మికుల సంఘం..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 27 :-.కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ వారి గ్రీవెన్స్ హాలో కలవడం జరిగింది. కాకినాడ రాజాజీ వీధిలో పెద్ద మార్కె టు చేపల మార్కెట్ లో ఉన్న సమస్యలను అర్జీ రూపంలో ఇవ్వడం తెలియజేయడం జరిగింది కమిషనర్ వారు వెంటనే స్పందించి దీనికి సంబంధించినటువంటి అధికారులను అడిగి అక్కడ సమస్యల కోసం మా ముందే వారిని ప్రశ్నించడం జరిగింది స్త్రీలకు మరుగుదొడ్లు కంపల్సరీ ఉండాలి కదా అదేవిధంగా మార్కెట్ కనిపించే విధంగా ఉండాలి కదా అల్యూమినియం షాపుల వలన మార్కెట్ కనబడటం లేదు అటువైపు ఇటువైపు అల్యూమినియం షాపులు ఉండేలాగా మధ్యలో మార్కెట్ బోర్డుతో మార్కెట్ కనబడే లాగా కొనుగోలుదారులకు పార్కింగ్ సౌకర్యం కల్పించే లాగా అట్లాగే మహిళలకు మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని మార్కెట్




చుట్టూ రక్షణగా ఉండే విధంగా ఇనప మెస్ ఏర్పాటు చేయాలని అమ్ముడుపోగా మిగిలిన సరుకును ఐస్ బాక్స్ లో ఉంచుతాము దానిని రాత్రులు సరుకుని దొంగలిస్తున్నారు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది కమిషనర్ గారికి అర్జీలో ఈ విషయంలన్నీ రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉప్పాడ సత్యనారాయణ పి దుర్గా దేవి సిహెచ్ రమణి హారమ్మ టి దుర్గాదేవి సత్యవతి నూకాలమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ మెన్ అండ్ ఉమెన్ పోటీలలో విజేతగా నిలిచిన రామచంద్రపురం జట్టు

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా): కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, గొల్లల మామిడాడ లో ఈనెల 25 26 న అండర్ 23 మెన్ అండ్ ఉమెన్ బాస్కెట్బాల్ పోటీలను, శ్రీ సత్తి నర్సిరెడ్డి మెమోరియల్ జిల్లా ఛాంపియన్షిప్ నిర్వహించినట్లు మామిడాడ బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొలుగూరి గౌరీ శంకర్ రెడ్డి తెలిపారు. గొల్లలమామిడాడ బాలుర ఉన్నత పాఠశాలలో శ్రీ సత్తి నర్సిరెడ్డి బాస్కెట్బాల్ ఫ్లడ్ లైట్ కోర్ట్ నందు డే అండ్ నైట్ లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో టోర్నమెంట్ నిర్వహించినట్లు బి ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి జి చక్రవర్తి తెలిపారు. ఈ టోర్నమెంటుకు అమ్మి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధినేత లయన్ ద్వారంపూడి వెంకటరెడ్డి చింత పండు బహుమతులను సమకూర్చగా, మల్లిడి శ్రీనివాసరెడ్డి, సబ్బెల్ల రామ లక్ష్మణులు, పడాల రాజబాబు రెడ్డి, ద్వారంపూడి శ్రీరామ మురళీకృష్ణ శ్రీనివాసరెడ్డి, మేడపాటి హరనాథరెడ్డి, యు ఎస్ ఏ తాతారెడ్డి, శివ రామా రెడ్డి యూత్ భోజన, అల్పాహార వసతి టోర్నమెంట్ ఏర్పాట్లకు సహకరించారని గౌరీ శంకర్ రెడ్డి అన్నారు. హోరా హోరీగా సాగిన ఈ టోర్నమెంట్ నందు మెన్, వుమెన్ రెండు కేటగిరీలలో రామచంద్రపురం విజేతగా నిలవగా, ద్వితీయ స్థానం డిఎస్ఏ కాకినాడ, తృతీయ స్థానం గొల్లల మామిడాడ టీములు విజయం సాధించాయన్నారు. విజేతలకు దాతలచే ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ క్రీడా సర్టిఫికెట్లకు విద్యలోనూ ఉద్యోగాల్లోనూ త్రీ పర్సెంట్ రిజర్వేషన్ ఉందని కనుక క్రీడాకారులు క్రీడలతో పాటు చదువుకు తగిన ప్రాధాన్యతనిస్తూ ఉండాలని, అప్పుడే క్రీడలకు సార్ధకత ఉంటుందని క్రీడాకారులు ఉన్నతమైన స్థానానికి వెళ్లవచ్చునని ఆయన వివరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్కు సహకరించిన దాతలను మామిడాడ బాస్కెట్బాల్ అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు జిత్తుక సూర్య కుమారి కృష్ణ,తబలంపూడి శివరామరెడ్డి, రావాడ నాగు, వివిధ జిల్లాల బాస్కెట్బాల్ అసోసియేషన్ సభ్యులు మాణిక్యాల రావు, రుద్ర, మామిడాడ



బాస్కెట్బాల్ గౌరవ అధ్యక్షులు నల్లమిల్లి అప్పారెడ్డి, కార్యదర్శి చిర్ల వెంకటకృష్ణారెడ్డి, కోశాధికారి ద్వారంపూడి యువ రాజారెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల పిడి గోపాలకృష్ణ, శివ రామా రెడ్డి యూత్ మామిడాడ బాస్కెట్బాల్ క్రీడాకారులు, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పీపుల్ సేవ్ సర్ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ 19వ వార్షికోత్సవ వేడుకలు..

కాకినాడ జిల్లాకరప మండలం వేములవాడ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 27: కరప మండలం, వేములవాడ గ్రామంలో పీపుల్ సేవ్ సర్ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ (ఫౌండర్ %డ% చైర్మన్) డా,, పాట్నీడి సూర్యనారాయణ రావు (ప్రకాష్) శ్రీమతి పాల వేణి ఆధ్వర్యంలో ట్రస్ట్ 19వ వేడుకలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా చుట్టు ప్రక్క గ్రామాలలో గల పేదలకు స్త్రీ మరియు పురుషులకు భోజనాలు ఏర్పాటుచేసి అనంతరం వారికి చీరలు, దుప్పట్లు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నక్కా సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించడం అలాగే భవిష్యత్తులో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం వంటి మరెన్నో కార్యక్రమాలు చేస్తూ ముందుకు కొనసాగాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. అలాగే కమిడి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా విద్య, వైద్యం లాంటి అనేక రకాలైన సేవ కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా భార్యాభర్తలు ఇద్దరు పేద ప్రజలకు అందించడంలో వీరి శక్తికి మించి కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాట్నీడి వెంకటరమణ (జయ బాబు), అప్పన్నపల్లి అనంతలక్ష్మి, కొల్లగాని బుజ్జమ్మ, అడపా లక్ష్మణరావు, కరప మండల నాయకులు మరియు అధికారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## తాసిల్దార్ కార్యాలయంనందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



### - ఉత్తమ సేవ అవార్డులు అందుకున్న వీఆర్వోలను అభినందించిన:- తాసిల్దార్ బి ఎస్ వి వి కృష్ణ

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 27తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు తాసిల్దార్ కార్యాలయంనందు తాసిల్దార్ బి ఎస్ వి వి కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా" బి. ఆర్. అంబేద్కర్ మరియు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు.అనంతరం జాతీయ పతాకావిష్కరణచేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి నాగరికత నేర్పిన దేశం మన భారతదేశం,ప్రపంచంలోనే అత్యుత్తమ విలువలతో కూడిన రాజ్యాంగం భారతదేశానికి అందజేసిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దిఅని,అలాగే ప్రాచీన కాలం నుండి భారతదేశం ఎంతో విశిష్టత కలిగిన దేశమని పేర్కొన్నారు నేడు ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం విలసిల్లుదేశంగా భారతదేశం ఖ్యాతిగాంచడం గర్వకారణం అన్నారు. అత్యంత యువ జనాభా కలిగిన దేశం మన దేశమని ప్రతి ఒక్కరూ దైవభక్తితో పాటు దేశభక్తి కూడా కలిగి ఉండాలని, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని తెలియజేశారు అనంతరం డివిజన్లో ఉత్తమ పనితీరుతో సేవలందించి కలెక్టర్ మరియు ఆర్డీవో చేతుల మీదగా అవార్డులు అందుకున్న బిక్కవోలు మండలం బిక్కవోలు రెవిన్యూ అధికారి ఎండి రాజా,కుంకుదురు గ్రామ రెవెన్యూ అధికారులు కే శ్రీనివాస్, పి వెంకటేశ్వర్లును అభినందించారు ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది మండల మరియు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ కాలనీలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

తంగళ్లపల్లి, జనవరి 27, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలో దూలం రమ్య కు రూ.20,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుకు అందజేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నిరుపేద కుటుంబాలకు ఆపన్న హస్తంగా సీఎంఆర్ఎఫ్ స్కీమ్ నిలుస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటుందని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు టోనీ కి కృతజ్ఞతలు తెలిపినా లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాం నరేష్, కొంపెల్లి శ్యాం, చిలుక శ్రీనివాస్, భాగ్య పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ కి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పద్మ శ్రీ. అవార్డు ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ




ఇల్లంతకుంట జనవరి .27(నిజం చెపుతాం ) ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో శ్రీ. మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని కులమతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మహాజన నేత శ్రీ. మంద కృష్ణ గుర్తించి పద్మ శ్రీ అవార్డు ప్రకటించిన కేంద్రప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేడ్డి రాజు,ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు తడ్కపెల్లి భూమయ్య,ఎం ఆర్ పి ఎస్ మండల,ఉపాధ్యక్షులు,కాసుపాక సురేష్,పట్నం మహేందర్, సీనియర్ నాయకులు,ర్యాగటి దేవదాసు,కాసుపాక శంకర్,బడుగు లింగం,కాసుపాక రాములు తడ్కపెల్లి రాములు,గడ్డం సింహాద్రి,ఆయా గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



ఇల్లంతకుంట జనవరి 27(నిజం చెపుతాం ) రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షునిగా పసుల నరేష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా బట్టు అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులు శనిగరం అనిల్ కుమార్,కోశాధికారి చిట్యాల సంజీత్,ప్రచార కార్యదర్శిగా దర్శనం నరేష్,శీలం రాజు,సంయుక్త కార్యదర్శులుగా సావనపెల్లి జాన్ సుందర్, శనిగరం మధు,సాంస్కృతిక కార్యదర్శి గొడిశెల రజినీకాంత్,పసుల శ్రీకాంత్, ముఖ్య సలహాదారులుగా గన్నేరం నర్సయ్య,రామంచ లచయ్య, పసుల బాలరాజు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఇల్లంతకుంట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ 4వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ



ఇల్లంతకుంట జనవరి 27(నిజం చెపుతాం )రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఫిబ్రవరి 5,6 తేదీలలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాల్గవ మహాసభల కరపత్రాలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు.వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని మండలంలోని గురుకుల పాఠశాలకు పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి, కేజీబీవీ పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఎస్ సి హాస్టల్ కి పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా మండలం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు తీర్మానాల రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి నాలుగవ ఎస్ఎఫ్ఐ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. ఇట్టి మహా సభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బట్టి హరికృష్ణ,పున్ని పవన్ కళాశాల విద్యార్థులు అభిషేక్,సన,రుచిత,అక్షయ్,ఉద్దె శ్రీ,త్రిష,మహేశ్వరి,దివ్య,వర్షిణి, శ్రీపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతికి కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలి

### - ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 27 (నిజం చెపుతాం)విద్యార్థికి మృతికి కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలి,విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి,విద్యార్థి ప్రజా సంఘాలు,గోపాల్పేట మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ నందు ఏదుట్ల గ్రామానికి చెందిన భరత్ అనే విద్యార్థి మృతికి కారణమైన వార్డెన్ ను సస్పెండ్ చేసి తక్షణమే అరెస్టు చేయాలని. డిమాండ్ చేస్తూ ఎంసిఎచ్ హాస్పిటల్ ముందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు పిడిఎస్యు టిఆర్ఎస్వి యువజన సంఘం డివైఎఫ్ఐ మహిళా సంఘం ఐద్వా కెవిపిఎస్ ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు



మాట్లాడుతూ విద్యార్థి మృతి కి కారణమైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని బాధ్యత కుటుంబానికి 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని. డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరాగం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులు పర్యవేక్షించాలని పర్యవేక్షణ లోపం కారణంగానే ఇలాంటి సంఘటనలు పునరావతం అవుతున్నాయని వారు విమర్శించారు. ఆర్డీవో సంఘటన స్థలానికి వచ్చి హామీ మేరకు రాస్తారోకో ను విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గోపాలకృష్ణ.రమేష్.గణేష్. పవన్. ఆది. చంద్రశేఖర్ భగత్. మహేష్ కవిత రేణుక. బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 27 (నిజం చెపుతాం)ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ కోరారు. ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "జె.ఎస్.రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్ ను సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చున్నారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ అన్నారు. వనపర్తి




జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులు మరియు జాతీయ రహదారి నందు గల హోటల్లు, వివిధ దుకాణ సముదాయాల యందు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నందు ఈ పోస్టర్ల ద్వారా విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి ట్రాఫిక్ ఎస్సై .సురేందర్, నిర్వాహకులు జె.సతీష్ రాజు, మహిమరాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ ని ప్రారంభించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 27 (నిజం చెపుతాం)గ్రామీణ క్రీడలను,క్రీడాకారుల ప్రోత్సహనే లక్ష్యంగా పెట్టుకొని అత్యంత విలువైన మున్సిపల్ క్రీడా స్టేడియం రూపొందించడం జరిగింది.ప్రతి సంవత్సరం ఆటలను,క్రీడాకారులను పెంచుకునే దిశగా కృషిచేస్తున్న నిర్వాహకులకు అభినందనలు.( పెబ్బేరు ప్రీమియర్ లీగ్)ఫైనల్ మ్యాచ్ ప్రారంభంలో మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి.చౌడేశ్వరి జాతర సందర్భంగా పట్టణ స్టేడియంలో నిర్వహిస్తున్న పి.పి.ఎల్.క్రికెట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా గౌరవ మాజీ మంత్రివర్యులు పాల్గొని రిషి రైడర్స్ మరియు మన్నెం రైడర్స్ మధ్య జరిగే క్రికెట్ తను బ్యాటింగ్ చేసి ప్రారంభించారు.గత 16సంవత్సరాలుగా హనుమాన్ యూత్,ఆజాద్ యూత్ ధ్వర్యములో,ప్రజలు,యువత,క్రీడాకారుల మధ్య సఖ్యత,ఐక్యతకు శ్రీకారం చుడుతున్నారు అని అభినందించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను క్రీడాకారులను తయారు చేయాలన్న దీర్ఘకాలిక లక్ష్యంతో ఆనాటి సి.ఎం కె.సి.ఆర్ గారిని ఒప్పించి ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్న 10ఎకరాల విలువైన భూమిని మున్సిపల్ పాలకవర్గం అభ్యర్థన మేరకు క్రీడా స్టేడియంకు కేటాయించడం జరిగిందని నిరంజన్ రెడ్డి అన్నారు.మౌలిక వసతుల కోసం 10కోట్లు మంజూరు చేయడం జరిగిందని వాటిని నేటి పాలకులు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ,వైస్ చైర్మన్ కర్రేస్వామి,మండల పట్టణ అధ్యక్షులు వనం.రాములు,దిలీప్ రెడ్డి,మాజీ మార్కెట్ ఛైర్మెన్ శ్యామల,సింగిల్ విండో ఛైర్మెన్ జగన్నాథం నాయుడు,చిన్న ఎల్లారెడ్డి,మేకల.ఎల్లయ్య,మజీద్, వడ్డే రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్పేట ఎస్సీ హాస్టల్లో విద్యార్థి మృతి

గోపాల్పేట మండల రిపోర్టర్ తేదీ 27 సోమవారం (నిజం చెబుదాం)ఉడుముల అరుణ భర్త పేరు వెంకటస్వామి వయసు 33 సంవత్సరాలు కులం ఎస్సీ మాల వృత్తి కూలీ నివాసం ఎదుట్ల గ్రామం గోపాల్పేట మండలం పెద్ద కొడుకు అయినా ఉడుముల భరత్ వయసు 14 సంవత్సరాలు విద్యార్థి ఎనిమిదో తరగతి గోపాల్పేటలోని ఎస్సి హాస్టల్లో ఉంటూ చదువుకుంటూ ఉన్నాడు ఈరోజు ఉదయం ఏడు గంటల సమయంలో మృతుడు భరత్ స్టడీ అవర్ లో చదువుకుంటూ ఉండగా అకస్మాత్తుగా కింద పడిపోగా పక్కనే ఉన్న విద్యార్థులు మరియు వాచ్మెన్ లు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్ గారు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమని చెప్పగా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ గారు పరీక్షించి ఎనిమిదిన్నర గంటల సమయంలో చనిపోయినట్టు నిర్ధారించినారు విద్యార్థి తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించి విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ధర్నా చేయడం జరిగింది



# దేవాలయ నిర్మాణానికి 50 బస్తాల సిమెంట్ అందజేత.... మెడికల్ షాప్ నిర్వాహకులు పాపిశెట్టి రాము



వెల్దండ జనవరి 27: (నిజం చెపుతాం) వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి మెడికల్ షాప్ నిర్వాహకులు పాపిశెట్టి రాము సోమవారం నాడు 50 బస్తాల సిమెంట్ అందజేశారు. వారు మాట్లాడుతూ, వీరబ్రహ్మేంద్రస్వామి స్వామివారి దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉంది అన్నారు. తదుపరి దేవాలయ కమిటీ నిర్వాకులు పాపిశెట్టి రామును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చక్రవర్తి గౌడ్, పసుపుల రాఘవేందర్ గుప్తా, దుగ్గపురం యాదయ్య, కంటం నిరంజన్, కంటం అంజన్ కుమార్, నెంట మధు, వరికుప్పల శివ, దేవాలయ నిర్వాహకులు చెన్నోజు అంజనాచారి, చెన్నోజు సత్యనారాయణ చారి, వెల్దండ కృష్ణమాచారి, చెన్నోజు ప్రసాద్, చెన్నోజు సాయి కిరణ్, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలికలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 27 (నిజం చెపుతాం)జిల్లాలోని ఐదు పురపాలికలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ బాధ్యతలు స్వీకరించారు. జనవరి 26 ఆదివారంతో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల చైర్మన్ లు, కౌన్సిలర్ ల పదవీకాలం పూర్తి కావడం తో సోమవారం నుండి మున్సిపాలిటీలలో కూడా ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అయింది. ఈ క్రమంలోనే వనపర్తి జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా సోమవారం వనపర్తి పురపాలక కార్యాలయంలో అదనపు కలెక్టర్ బాధ్యలు చేపట్టారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టణకు రావులను ఆహ్వానించిన ఆలయ కమిటీ

**- కొత్తకోట ఆలయ కమిటీ సభ్యులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 27 (నిజం చెపుతాం)కొత్తకోట పట్టణం లోని శ్రీ భవాని శంకర దేవాలయంలో నూతనంగా నిర్మించిన శిఖరములు , నూతనంగా ఏర్పాటు చేసుకున్న ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమము ఫిబ్రవరి 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమంలో పాల్గొనాలని మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ని నేడు హైదరాబాద్ లోని హైదర్ గూడ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు పొగాకు రాఘవేంద్ర ప్రసాద్,బలిజ లింగేశ్వర్ , విశ్వనాథం గంగాధర్ , వేముల శ్రీనివాస్ రెడ్డి , బాలయ్య నాయుడు తదితరులు

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 27 (నిజం చెపుతాం)ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 67 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పిర్యాదిదారుల నుండి 06 ఫిర్యాదులు స్వీకరణ

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 27 (నిజం చెపుతాం)నేడు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 06 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు మరియు సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు



చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.నేడు ప్రజావాణిలో మొత్తం 06 ఫిర్యాదులు,05,భూ ఫిర్యాదులు 01, పరస్పర గొడవలు ఫిర్యాదులు వున్నాయి.

# మరణంలో వీడని భార్యాభర్తల బంధం...

**- భర్త మరణించిన గంటల వ్యవద్దలోనే భార్య మృతి**

**- సామాజిక కార్యకర్త కర్నె రవి ఇంట విషాదం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పదనిది సత్యనారాయణ: జనవరి 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామం మూడుముళ్లు, ఏడడుగులతో ఏర్పడిన ఆ బంధం కాటికి చేరే వరకూ అలాగే సాగింది. అనారోగ్యంతో భర్త మృతి చెందిన గంటల వ్యవధిలో భార్య కూడా కన్నుమూసింది. ఈ విషాద ఘటన మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో జరిగింది. భార్యాభర్తల బంధం శాశ్వతం. వారిరువురు ఒకరికోసం ఒకరు బతకడమే జీవితం.. ఇది నిజం.. అందుకు సజీవ సాక్ష్యం ఆ దంపతుల



జీవితం.. వివరాల్లోకి వెళ్తే పగిడేరు గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త కర్నే రవి తండ్రి సోమయ్య అనారోగ్యంతో ఈనెల 24న మృతి చెందారు .కాగా, తన భర్త మరణాన్ని తట్టుకోలేని భార్య కర్నె నాగమ్మ గుండె ఆగిపోయింది. జీవితాంతం తోడు నీడగా ఉంటామని చేసిన పెళ్లి నాటి ప్రా మాణాన్ని పాటిస్తూ భర్త వెంటే పయనించింది ఆ ఇల్లాలు. మృత్యువు లోను వారి బంధం విడిపోలేదు. సోమవారం భార్య నాగమ్మ గుండెపోటుతో మృతి చెందింది. గ్రామానికి చెందిన భార్య భర్తలు, సామాజిక కార్యకర్త రవి మాతృ మూర్తులు ఇద్దరు కొన్ని గంటల సమయంలోనే చనిపోవడంతో రవి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు ఆయనను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అన్న విధి విచిత్రం.. ఇలాంటి కష్ట సమయంలో మీకు ఆ దేవదేవుడు మనో ధైర్యం ప్రసాదించాలని,మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మరియు ఈ తీరని దుఃఖాన్ని భరించే శక్తిని మీకు, మీ కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

# ఫిబ్రవరి 20 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- న్యూడెమోక్రసీ.**

భద్రాచలం జనవరి 27 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులు భాగంగా ఫిబ్రవరి 20న 6 గ్యారంటీల అమలు చెయ్యాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మణుగూరు లోని బస్టాండ్ సెంటర్లో కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మణుగూరు డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు అధ్యక్షత వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జి ల ా ్ల హాయకార్యదర్శిగౌనినాగేశ్వరరావుపాల్గొనిమాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంఇంటింటా సౌభాగ్యం అంటూ 426 వాగ్దానాలు చేసి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని వారన్నారు.ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీ పరిష్కరించిన చరిత్ర రేవంత్ రెడ్డీ ప్రభుత్వానికి లేదని వారు అన్నారు. అధికారంలో రావడం కోసం ఎన్నికల సమయంలో అధికారంలో కొస్తే 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇప్పటివరకు సర్వేల పేరుతో గ్రామసభల పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బోగస్ ప్రకటనలు చేస్తున్నారు తప్ప నిజంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడం లేదని వారు అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఇంత వరకూ 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని పోడు భూములకు హక్కు పత్రాలు గిరిజనులకు చట్టబద్ధ హక్కులు ఇవ్వాలని వారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభమైన సీతా రామ ప్రాజెక్ట్ నీలను మొదటి ప్రాధాన్యత కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని మిగులు జలాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని వారన్నారు.మహాలక్ష్మి పథకం, కౌలు రైతుల పథకం, గృహ జ్యోతి పథకం, విద్య భరోసా కార్డు, పెన్షన్, ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్య శ్రీ లాంటి పథకాలను ఒక్కటి కూడా అమలు



చేయడం లేదని వారు అన్నారు.6 గ్యారంటీ లతో పాటు ఏడో గ్యారెంటీ ప్రజాసామిక హక్కు అని చెప్పి ప్రశ్నిస్తున్న ఎంతోమంది మేధావులని విప్లవకారులను పి.డి యాక్ట్,ఉపా కేసుల పేరుతో నిర్బంధిస్తున్నారని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యమై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యునాయకులు కామ్రేడ్ జిల్లా ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు నాసర్ పాషా, మంగీలాల్, పి.ఓ.డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, జిల్లా నాయకులు సున్నం భూలక్ష్మి, రాపర్తి లక్ష్మి, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రణయ్ కుమార్,న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులువై యన్.రెడ్డి,లాలయ్య,నల్లా రమేష్,నాగార్జున,తదితరులు పాల్గొన్నరు.

# జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ ఏర్పాటు దినోత్సవం

**- బాలల హక్కుల పరిరక్షణలో ఒక కొత్త అధ్యాయంలి**

**- యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బాలల యొక్క హక్కులను రక్షిస్తూ వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ భాగస్వామిగా ఒక కొత్త అధ్యాయం లిఖించబడిందని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు పేర్కొన్నారు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ ఏర్పాటు దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్ ఎన్ జి ఓ పిల్లల రక్షణ పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించింది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, పిల్లలపై హింసను అంతం చేయడానికి కృషి చేస్తున్న పౌర సమాజ సంస్థ యొక్క దేశంలోని అతిపెద్ద నెట్‌వర్క్, ఈ రోజు 400 కంటే ఎక్కువ జిల్లాల్లో 250 మంది ఎన్జీవో భాగస్వాములతో వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంది, ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం మరియు సూర్యాపేట జిల్లాల్లో సమీకృత అభివృద్ధి కోసం చర్య (సహాయం) కార్యక్రమంలో పాల్గొని పిల్లల కోసం న్యాయమైన ప్రపంచాన్ని సృష్టించాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనేది అన్ని రకాల హింస మరియు లైంగిక వేధింపుల నుండి పిల్లల రక్షణ కోసం చట్టాలను అమలు చేయడం మరియు చట్టపరమైన నిరోధకాలను రూపొందించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న ప్రముఖ పౌర సమాజ సంస్థగా ఉద్భవించింది. 2023–2024లో, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జే ఆర్ సి) భాగస్వాములు 60000 కంటే ఎక్కువ మంది పిల్లలను రక్షించారు మరియు 30000 మందికి పైగా ట్రాఫికర్లు మరియు యజమానులపై విచారణ చేపట్టారు. ఖమ్మం జిల్లాలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ (ఎయిడ్) స్వచ్ఛంద




సంస్థ 162 మంది పిల్లలను రక్షించింది. జే ఆర్ సి భాగస్వాములు దాఖలు చేసిన కేసుల్లో అత్యంత ముఖ్యమైన తీర్పులలో చైల్డ్ సెక్సువల్ అండ్ ఎక్స్‌ప్లోయిటేటివ్ మెటీరియల్ (సి ఎస్ ఈ ఎం) మరియు పిల్లలపై ఆన్‌లైన్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు యొక్క మైలురాయి తీర్పు ఉంది. అదేవిధంగా, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు తీర్పు మరియు అన్ని పోక్సో కేసులలో సహాయక వ్యక్తిని సృష్టించడం దేశవ్యాప్తంగా పిల్లల రక్షణ కోసం ఒక సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించింది.దేశవ్యాప్తంగా ఉన్న బాలల రక్షణ కార్యకర్తలను ఉద్దేశించి, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు మాట్లాడుతూ, “ఈ రోజు మనం మన పిల్లలను రక్షించడంలో విఫలమైతే, భవిష్యత్తులో మనం ఏమీ చేయలేము. చట్టపరమైన నిరోధం యొక్క స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఏకైక మార్గం పునరావాసం మరియు నేరారోపణలపై దృష్టి పెట్టడం. ఈ సంవత్సరం మా లక్ష్యం ప్రాసిక్యూషన్ నుండి నేరారోపణ వరకు ప్రయాణం రియాలిటీ అవుతుంది. ఎందుకంటే ఇది నేరస్థుల మనస్సులలో భయాన్ని సృష్టిస్తుంది మరియు పిల్లలపై నేరాలు మరియు హింసను నిరోధించే చట్టం యొక్క శక్తి.దేశం యొక్క భవిష్యత్తు అయిన పిల్లలను రక్షించడానికి కట్టుబడి ఉండాలనే తమ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ, ఎన్ జి ఓ భాగస్వాములు మరియు కార్యకర్తలు భారతదేశంలో బాల్య వివాహ రహిత భారత్ (సీఎం ఎఫ్ బి) ప్రచారానికి మద్దతు ఇవ్వడంలో కీలకమైన పిల్లల కోసం జస్ట్ రైట్స్ యొక్క అసమానమైన పనిని గుర్తు చేసుకున్నారు. నేపాల్‌లో బాల్య వివాహ రహిత నేపాల్ (సీఎం ఎఫ్ఎన్) ప్రచారం కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలలో ప్రభుత్వాలతో సన్నిహితంగా పని చేయడం ద్వారా. జే ఆర్ సి భారతదేశంలో 2.5 లక్షల బాల్య వివాహాలను నిరోధించింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని జె ఆర్ సి భాగస్వామి, పిల్లల రక్షణ సమస్యలలో జె.ఆర్.సి కీలక పాత్ర, సమగ్రాభివృద్ధికి చర్య (ఎయిడ్) గురించి కొనియాడుతూ, “ప్రపంచవ్యాప్తంగా మరియు ముఖ్యంగా భారతదేశంలో ఒకే కుటుంబంలో భాగమైన కార్యకర్తలందరికీ మేము అభినందనలు తెలియజేస్తున్నాము. జె ఆర్ సి లో భాగంగా కలిసి పనిచేస్తున్నారు. అసమానమైన అట్టడుగు స్థాయి చైతన్యం ద్వారా, ప్రతి బిడ్డ అభివృద్ధి చెందగల భవిష్యత్తును మేము రూపొందిస్తున్నాము. కలిసి, మేము చట్ట అమలులో జవాబుదారీతనాన్ని నడిపించాము, చట్టాలు మరియు విధానాలను సంస్కరించాము, సంస్థాగత పారదర్శకతను మెరుగుపరచాము మరియు చాలా అవసరమైన వారికి న్యాయం అందించాము.



# గిరిజనేతరులను లబ్దిదారులగా ఎంపిక చేయడం చట్ట విరుద్ధం..

**- ఆదివాసి సేన!రాస్త్రానాయకులు శెట్టిపల్లి శ్రీను..**



. చర్ల జనవరి 27 (నిజం న్యూస్ ) ఏజెన్సీ ప్రాంతంలో%-% ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, మరియు రైతు భరోసా వంటి నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపికలో గిరిజన ఇతరులను ఎంపిక చేయడం చట్ట విరుద్ధమని ఆదివాసి సేన గిరిజన రాష్ట్ర నాయకులు శెట్టిపల్లి శ్రీను అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేసా గ్రామసభలకు 1996 చట్టం నిబందనలు, ఎల్ టి ఆర్ చట్టం, నిబంధనలు పాటించకుండా, గత నాలుగు రోజులుగా జనవరి 21 నుండి 24 వరకు ప్రజాపాలన పేరిట జరిగిన సాదారణ గ్రామసభలలో చదివి వినిపించిన, ప్రచురించిన అర్హుల జాబితాలలో భూబదాలయింపు నిరోధక చట్టం ఎల్.టి.ఆర్-1/59, 1/70, 1359 ఫస్లి చట్టాలకు విరుద్ధంగా ఉన్నటువంటి గిరిజనేతరుల పేర్లు కూడా జాభితాలో చేర్చా రన్నారు. ఇది ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా నందున్న జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వారు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదివాసీ సేన సంఘం తరుపున వేసిన గృహలక్ష్మి పథకం కేసు విషయంలో డబ్ల్యూ పి.29444 ఓఎఫ్.2023 ద్వారా లబ్దిదారుల ఎంపిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అనునది ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా గ్రామసభల ద్వారా చేయాలని ఉత్తర్వులు జారీ చేశారని గుర్తు చేశారు .ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక అనునది పేసా చట్టం నిబందనలు, భూబదాలయింపు నిరోధక చట్టం ఎల్ టి ఆర్-1/59, 1/70,1359 ఫాల్సి చట్టాలకు లోబడే జరగాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా అనర్హత కలిగిన గిరిజనేతరులను కూడా ఎంపికచేసారని ఆరోపించారు ఇలా అనర్హులకు గిరిజనేతరులను ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంపిక చేయడం వలన ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వమే అక్రమ వలసలను ప్రోత్సహించినట్లు అవతుంది అని ఆదివాసి సేన నాయకులూ ప్రభుత్వం మరియు అధికారుల తీరును తప్పుబట్టారు. ఇకనైనా పాలక ప్రభుత్వాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పథకాల అమలు విషయంలో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు అనుగుణంగా మాత్రమే కార్యాచరణ ఉండాలి అని అలా కాని పక్షంలో తమ సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆదివాసి సేన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల వసతి గృహనీ తనిఖీ చేసిన మండల అధికారులు





బోనకల్, జనవరి 27. నిజం చెపుతాం: బోనకల్ మండలంలో గల కెవిజిబి పాఠశాలను సోమవారం మధ్యాహ్నం మండల అధికారులు తహసిల్దార్ అన్నిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రూరావత్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య, గిరిదావర్ గుగులోతు లక్ష్మణ్, తనిఖీ చేశారు, పాఠశాలలో గల వంటగది ,సామాన్లు భద్రపరుచు గది, మధ్యాహ్న భోజనానీ, పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్య అందించాలని వారు సూచించారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని, విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అవరోధించాలని వారు ఆకాంక్షించారు.

# భద్రాచలం రిటైర్ ఉద్యోగుల సేవలు అభినందనీయం

**- మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్**



భద్రాచలం జనవరి 27 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం ఆధ్వర్యంలో చేస్తున్న సేవకార్యక్రమాలుఅభినందనీయమనిమానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులుగా 30 సంవత్సరాలకు పైగా ప్రజలకు సేవలు అందించి రిటైర్మెంట్ తర్వాత నాకు ఎందుకులే అని కూర్చోకుండా ప్రజలకు మరేంతో సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతిరోజు తమ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు, కంటి చికిత్సా శిబిరాలు యువతకు ఇతర సామాజిక సంఘాలకు ఆదర్శనీయమని ఆయన అన్నారు. వృద్ధాప్యంలో తమ విలువైన సమయాన్ని ప్రజాసేవలో గడపడం మనమందరం గర్వించదగ్గ విషయమని,వీరి నుండి అనేక విషయాలు నేర్చుకునేందుకు అవకాశం ఉందని వారి అడుగుజాడల్లో నడుస్తూ భవిష్యత్తులో కూడా ప్రజలందరూ సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఇంతటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఈ సంస్థ సభ్యులకు ప్రభుత్వం తక్షణమే కార్యాలయం నిర్మించుకునేందుకు పది సెంట్లు స్థలం, కోటి రూపాయల నిధులను సమకూర్చి సంస్థ సభ్యులు మరెన్నో సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేందుకు ప్రభుత్వం తగు చొరవ తీసుకోవాలని, ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వం కూడా చేయూతను అందించాలని ఆయన కోరారు. ఈ విషయమై ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులుగా పనిచేస్తున్న భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు తగు చొరవ తీసుకోవాలని, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , ఫారెస్ట్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పొదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ తగు చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబానికి అండగా ఆశ్రయ సేవా సొసైటీ

బోనకల్: జనవరి 27 నిజం చెపుతా%శీ:వీ% మండల%శీ% లో గల లక్ష్మీపురం గ్రామం లో . రోడ్డు నిర్మాణం పనులలో జరిగిన రోడ్డు ప్రమాదం లో గత వారంక్రితం మృతి చెందిన యంగల నవీన్ (25) యువకుడు కుటుంబానికి. లి50%ఎస్త్ర% ల బియ్యం 5.వేల రూపాయల నగదు ను గోవిందాపురం (%వా%) గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికుడు. మందా వెంకయ్య చేతులు మీదుగా మృతిని కుటుంబానికి అందించారు.లిఈ సందర్భంగా ఆశ్రయసంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్ మాట్లడుతూ.ఇంత చిన్న వయసు లో నవీన్ మృతి చెందటం చాలా బాధాకరం అని , ఇద్దరు పిల్లలు ను భార్య పరిస్థితి నీ చూసి విచారం వ్యక్తం చేశారు.లక్ష్మి పురం గ్రామం అంటే తన కుటుంబం లాగా భావిస్తానని ఇరుగు నవీన్ అన్నారు.ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు. మందా వెంకయ్య, విజయ రాజు , మద్రి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గడ్డిపర్తి వెంకటేష్, నిజం రిపోర్టర్ యంగల గౌతం, ఇరుగు రమేష్, కుక్కల నిఖిల్, పాటిమళ్ళ వంశీ, ఇరుగు కిరణ్, నవీన్. కొరివి వంశి, తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ టి యు తరపున పోటీ చేస్తున్నస్థానికొమ్ము శంకర్ రెడ్డి

**- అత్యధికమెజార్టీతోగెలిపించాలిలినాయకులు రావులపల్లి**



భద్రాచలం జనవరి 27 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఐటీసీ.బిపిఎల్.గుర్తింపు సంఘం బి ఆర్ టి యు తరపున పోటీ చేస్తున్న కార్మిక నాయకుడు, నిజాయితీపరుడు,స్థానికొమ్ము శంకర్ రెడ్డి,బాణం గుర్తుపై కార్మికులంతా ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కోరారు.సోమవారం సారపాకలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు నిజాయితీ పరుడు కార్మిక నాయకుడు సానికొమ్ము శంకర్ రెడ్డి,కి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి వెంకటరమణారెడ్డి, బి ఆర్ టి యు ప్రెసిడెంట్ సానికొమ్మి శంకర్ రెడ్డి, భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు కోలారాజు,బి.ఆర్.టి యు.నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిషియన్ డే"సందర్భంగా జండా ఆవిష్కరణ చేసిన,ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



భద్రాచలం జనవరి 27 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ భద్రాచలం యూనియన్ ఆధ్వర్యంలో "ఎలక్ట్రీషియన్ డే" సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వేదికగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కార్మికులందరూ కచ్చితంగా ప్రభుత్వం ద్వారా లేబర్ కార్డును పొంది ఉండాలని , తద్వారా కార్మికులకు ప్రమాద బీమా 6,00,000రూ.,లు ఆరు లక్షల రూపాయలు మరియు ఆ యూనియన్ కార్డు మీద ఉన్న మరెన్నో ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయాలను ప్రతి కార్మికుడు వినియోగించుకోవాలని తెలియజేశారు.యూనియన్ల సభ్యత్వం ప్రతీ కార్మికులు పొంది ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్,నర్రా రాము,చింతాడి. వెంకటరెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, నాగేంద్ర, పుల్లగిరి నాగేంద్ర, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల. వెంకట్, జిల్లా ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షులు చుక్క సుధాకర్, సెక్రటరీ ఎస్కే రహీం, ట్రెజరర్, మండా పుల్లారావు, నాగేంద్ర, జయ నాగు, భరత్, రాజేష్, వాసు, లోకేష్, సి.హెచ్. రవి యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# భద్రాచలం లో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

**- ప్రభుత్వ విద్యను బలోపితం చేయాలి**

**- టీ.లక్ష్మణ్ %ూణూఖ% ఖమ్మం జిల్లా అధ్యక్షుడు**



పాలేరు జనవరి 27 నిజం చెపుతాం న్యూస్,,ఫిబ్రవరి 4,5 తేదీల్లో భద్రాచలం పట్టణంలో జరిగే పి డి యస్ యూపాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పి డి ఎస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్శ్ను పిండిపోలు ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి.లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి సారించడం లేదనే సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు గుర్తించారని వారు అన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గుర్తించాలని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల 7500 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడిచిన చెల్లించకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పెనుమారంగా మారిందని వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సర్లను నియమించలేని పరిస్థితి ఉందని,ఖాళీగా ఉన్న ప్రొఫెసర్,టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయడం వదిలేశారని విశ్వవిద్యాలయాలలో కనీసం సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేసారు అని అన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి యస్ యూ రాజీ లేని పోరాటాల నిర్వహిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవిడితో ముందుకు సాగడానికి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళు తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు కటారి సందీప్ పిండిప్రోల్ గ్రామ నాయకులు ఉదయ్, మనోజ్, విష్ణు, మహేష్, కార్తీక్, లోకేష్, యశ్వంత్, పృధ్వి,వినయ్ తదితరులు

# "నమస్కృతి" పేరుత పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడంపట్ల.. హర్షం..



**- మండల విద్యాశాఖ అధికారి.. పి. వెంకటరమణ**




చర్ల జనవరి 27 (నిజం న్యూస్ ) నమస్కృతి పేరుతో పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించడం పట్ల మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ హర్షం వ్యక్తం చేశారు. గురుదేవ్ విద్యాలయంలో ఘనంగా మూడు రోజులు నిర్వహించిన "నమస్కృతి ". కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి పరిటాల.వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరై పాత్రికేయ మిత్రులత జ్యోతి ప్రజ్వలన చేసి, నమస్కృతి లోగోను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిటాల వెంకటరమణ మాట్లాడుతూ గురుదేవ్ విద్యాలయం ఈ విధంగా నమస్కృతి అనే పేరుతో పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం కార్యక్రమాన్ని తల్లిదండ్రులకు అంకితం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని విద్యార్థులలో ప్రతిభను సాన పెట్టే విధంగా నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని తెలిపారు . మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం విజయవంతం చేయడం పట్ల విద్యార్థులను ఆశీర్వదించారు. శనివారం నర్సరీ నుండి రెండవ తరగతి వరకు చిన్నారులు సందేశాత్మకమైన కార్యక్రమాలతో పాటు అలరించే ఆటపాటలు అందరినీ ఆకట్టుకొన్నాయి. గురుదేవ్ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు హెచ్. వి. గిరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికిఉపాధ్యాయులు. పెద్దలు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు. పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..



# ఘనంగా ఎలక్ట్రీషన్ డే..



చర్ల జనవరి 27 (నిజంన్యూస్ ) మండల కేంద్రంలోని సంతపాక వద్ద ఎలక్ట్రిషన్ డే వేడుకను మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్,అలాగే ఎలక్ట్రిషన్స్ దైవంగా కొలిచే అమ్మవారు చిత్ర పటాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు సీనియర్ ఎలక్ట్రీషన్లు మాట్లాడుతూ విద్యుత్తు మన జీవితాలలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది మన ఇళ్లను వెలుగులో ఉంచడానికి, ఎలక్ట్రానిక్ పరికరాలను నడపడానికి, అనేక ఇతర పనులకు ఉపయోగపడుతుందని, అటువంటి విద్యుత్ వినియోగంలో ఏమైనా అంతరాయం కలిగినా, విద్యుత్ ఉపకరణాలు రిపేర్ కు వచ్చిన వాటిని మనం రిపేర్ చేస్తుంటామని అన్నారు. ఎలక్ట్రిషన్స్ ను ఆదుకోవాలని, అలాగే నిరుపేద కార్మికులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పర్మినెంట్. ప్రవేట్ ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నిజం చెబుతాం) :నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నిషేధిత గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ




రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ సర్క్యూట్.. పూరిల్లు దగ్ధం



## - రూ 4 లక్షలు ఆస్తి నష్టం ఆస్తి నష్టం



చర్ల జనవరి 27 (నిజంన్యూస్ ) మండలంలోని పూసుగుప్ప పంచాయతీలోని ఉంజుపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి విద్యు త్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇర్పా ముత్తయ్య కు చెందిన పూరిల్లు దగ్ధమైంది. ఇంట్లో అర్ధరాత్రి ఒకేసారి మంటలు ఎగిసి పడ్డాయి దీంతో కుటుంబ సభ్యులు అరవడంతో గ్రామస్తులు అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించిన ఫలితం లేకపోయింది ఇంట్లో వంట సామాగ్రి తో సహా పూర్తిగా ఖాళీ పోయాయి. కట్టుబట్టలతోఆ కుటుంబ రోడ్డున పడ్డారు. ఆ పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నిజం చెబుతాం) :జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ%౯%. జనవరి 29 నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చి 5 నుంచి 25 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 10173 మంది రెండవ సంవత్సరం 10,062 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలో 65 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెక్షన్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అన్ని




పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజుల్లో 144 సెక్షన్ అమలు తప్పక ఉండాలని , కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. ఏ ఒక్క కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతించ వద్దని, పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు మానసిక వికాస తరగతులను నిర్వహించి వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన తొలగించాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ ,టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి , ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ అరవింద్ బాబు, జిల్లా అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ని ప్రశంసించిన ఆదివాసీ సంఘాల నాయకులు



భద్రాచలం జనవరి 27 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించి ఉన్న ఆదివాసి మ్యూజియంలో సరికొత్తగా ఆదివాసీల జీవనశైలి ప్రతిబి%శీ%భించేలా ఆదివాసి గృహాలు నిర్మించి, వారు నిత్యం తీసుకునే ఆహారాల ప్రదర్శన కోసం స్టాల్స్, పార్క్ ను ఆదివాసీ సంఘాల నాయకులు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆదివాసి మ్యూజియాన్ని సరికొత్త హంగులతో తీర్చిదిద్దుతూ, ఆదివాసిలు నివసించే గృహాలను నిర్మించి ఆదివాసి వంటకాల కోసం స్టాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ప్రాజెక్టు అధికారి ని కొనియాడారు. ఈ సందర్భంగా వారు ప్రాజెక్ట్ అధికారి ని కలిసి ఆదివాసీల ఆచార వ్యవహారాలకి సంబంధించి చర్చించి మ్యూజియంలో మార్పులు చేర్పులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసి సమితి అధ్యక్షులు పూనే%శీ% కృష్ణ దొర, ప్రధాన కార్యదర్శి%ఁ% అడ్వకేట్ పాయం రవివర్మ,కొండ రెడ్ల సంఘం వ్యవస్థాపక,అధ్యక్షులు ముర్ల రమేష్ దొర, ఏఈడబ్ల్యుసిఏ రాష్ట్ర నాయకులు కొండ్రు వీరస్వామి, ఆదివాసి నాయకులు సో%శీ%దే రవికుమార్, కనితి రాధ మరియు నాయకులు పాల్గొన్నారు.

# రజకులపై దాడిని ఖండించిన మణుగూరు రజక వృత్తిదారుల సంఘం సభ్యులు...

**- స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ మారని రజకుల బతుకులు...**

**- అగ్రవర్ణాల చేతిలో నేటికీ నలుగుతున్న రజకులు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రజక వృత్తిదారుల సంఘం భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి చిటికెన ముసలయ్య పై దాడిని తీవ్రంగా ఖండించి దాడికి పాల్పడిన వారిని వెంటనే చట్టపరంగా శిక్షించి ముసలయ్య కి రక్షణ కల్పించి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసిన రజక వృత్తిదారుల సంఘం మణుగూరు మండల అధ్యక్షులు రాపర్తి శ్రీహరి.చిటికెన ముసలయ్య పై దాడి అమానుష చర్యని వయసులో 70 సంవత్సరాల పైబడిన వ్యక్తిని అతి దారుణంగా ఇంటి మీదకు వచ్చి దాడి చేయడం ఇది గోరమైన చర్యని దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని ఈరోజు రజక వృత్తిదారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు ప్రభుత్వ హాస్పటల్ వద్ద నిర్వహించిన ధర్నాకు సంఘీభావం తెలుపుతూ రజకులపై దురుసుగా ప్రయత్నించిన వారిని ఎంతటి పెద్దవారైనా ఏ రాజకీయ పార్టీ అయినా పార్టీలకు అతీతంగా వారిని శిక్షించాలని లేనిపక్షంలో బాధ్యుడి వెంట సంఘం మొత్తం నిలిచి ఉంటుందని న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇదే కాకుండా మరి ఎవ్వరైనా రజకులపై కవ్వింపు చర్యలకు పాల్పడిన ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని దాడికి ప్రయత్నించిన రజకులను రజక జాతిని కించపరిచే విధంగా మాట్లాడిన ఎవరిని కూడా ఇకనుండి ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాపర్తి శ్రీహరి, అక్కినపల్లి సైదులు అక్కినపల్లి సత్యనారాయణ, తెలగారపు నరసింహారావు, గుంటుపల్లి నరసింహారావు,



ఓరుగంటి సోమేశు ,కుమ్మరి కుంట్ల సుధాకర్, ముజాకర్ ఉమామహేశ్వరరావు వడ్లనపు వీరయ్య అక్కినపల్లి వెంకటేశ్వర్లు సాంబ ఎల్ఐసి రామ్మూర్తి కొమరగిరి రమేష్, కేశనగుర్తి శ్రీను, గుంటుపల్లి నరేష్, తదితరులు రజకులు పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్య సేవ అవార్డు అందుకున్న సి.హెచ్ . త్రినాథ్.



నేరేడుచర్ల జనవరి 27( నిజం చెపుతాం న్యూస్):రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి- నేరేడు చర్ల నుండి సీనియర్ అసిస్టెంసిహెచ్. త్రినాథ్ గారికి విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన%శీ%దులకు ఉత్తమ సేవా పత్రమును కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ %ఁ% డి .ఎం .హెచ్ .ఓ కోటాచలం.నుండి ఉత్తమ సేవ పత్రం అందుకోవడం జరిగింది. వారిని ప్రాథమిక- మెడికల్ ఆఫీసర్ వైద్య అధికారినాగినిసిహెచ్ఓ ఎస్. శ్రీనివాస్ , సూపర్వైజర్ లు, హాస్పిటల్ సిబ్బంది అభినందించారు.

# 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరణ

హుజూర్ నగర్ జనవరి 27 నిజం చెపుతాం న్యూస్2025 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ,మాజీ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కీలక మంత్రిత్వ శాఖలో 24 గంటల పాటు అవిశ్రాంతంగా పనిచేస్తున్న సివిల్ సప్లై మరియు నీటిపారుదల శాఖ మాత్యులుగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి చేసిన అభివృద్ధికి సంబంధించినా విషయాలను క్యాలెండర్ లో పొందుపరచడం అభినందించదగ్గ విషయమని వారు అన్నారుఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ పంగు రాము ,ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కస్తాల సైదులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కస్తాల రవీందర్ ,చింతలపాలెం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుకోడిమెల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్ బాబాగొట్టేముక్కల



రాములు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పిల్లి శివ, దగ్గుపాటి రమేష్, పగిడి నాగేంద్రబాబు ,ఓర్స్ వెంకన్న, తోట ఉపేందర్ ,కలం సంపత్, పట్టేటి శ్రీకాంత్, డాక్టర్ సిద్దు, ఉండేటి కిషోర్, మాదాసు గోపి బొల్లెద్దు అరుణ్, కామల్ల రాజాబండి భాస్కర్, ఉదారి రంజితబొల్లెద్దు అంబేద్కర్, బొప్పని రాజు,కోల్లపూడి ప్రవీణ్, మంద గురు స్వామి, బాబురావు, తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ చేతుల మీదుగాఉత్తమ అవార్డు

**– అందుకున్న. తాసిల్దార్ సైదులు గౌడ్, ఆర్. ఐ .నరసయ్య.**

నేరేడుచర్ల జనవరి, 27( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల తాసిల్దార్ సైదులు గౌడ్ ,ఆర్. ఐ .నరసయ్యకు ఉత్తమ జిల్లా అవార్డు అందించిన కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ చేతుల మీదుగా నేరేడుచర్ల తాసిల్దార్ సైదులు గౌడ్ ఆర్ ఐ నరసయ్య ఉత్తమ జిల్లా అవార్డు తీసుకోవడం జరిగింది తాసిల్దార్



కార్యాలయంలో తాసిల్దార్ కి సైదులు గౌడ్ కి ఆరే నరసయ్య కి తాసిల్దార్ ఆఫీస్ డిప్యూటీ తాసిల్దార్ మౌనిక రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రావతి జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్ భూభారతి కంప్యూటర్ఆపరేటర్ గణేష్, రాము సిబ్బంది రామకృష్ణ రాజు తాసిల్దార్ సైదులు గౌడ్ కి ఆర్ ఐ నరసయ్యకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# రామచంద్రు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి



తుంగతుర్తి, జనవరి 27 నిజం చెపుతాం తుంగతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు పోలేపాక రామచంద్రు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి రేగటి రవి సోమవారం పరామర్శించారు. రామచంద్ర తండ్రి బిక్షం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రేగటి రవి సోమవారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో రామచంద్రు నివాసంలో బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ 10000 వేల ఆర్థిక సహాయం అందజేశారు.రేగటి రవి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను, రేగటి వెంకటేష్, కొండగడుపుల శ్రీకాంత్, ఆకారపు ఎల్లయ్య, గడ్డం శివ,ముత్తిలింగం, తడకమల్ల నాగయ్య, తదితరులు ఉన్నారు.

# డాక్టరేట్ పొందిన కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్,




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో జనవరి 27 ( నిజం చెబుతాం )పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ కు గౌరవ డాక్టరేట్ ను ప్రకటించిన న్యూ లైఫ్ తీ య ా ల జి క ల్ యూనివర్సిటీ. బోడిగె స్వాతి కృష్ణ గౌడ్ చిన్న వయస్సులోనే రాజకీయాల్లో రంగప్రవేశం చేసి తనవంతు సామాజిక బాధ్యతగా పేద ప్రజలకు సేవ చేస్తూ వచ్చారు కార్పొరేటర్ గా ఉన్న తాను అనతి కాలంలోనే డివిజన్లోని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా పలు రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ అద్భుత ధైర్య సాహసాలను కనబర్చారు,ఇలాంటి సమయంలో మాజీ కార్పొరేటర్ బోడిగే స్వాతీ క్రిష్ణ గౌడ్ సామాజిక సేవలను గుర్తిస్తూ న్యూ లైఫ్ తీయాలజికల్ యూనివర్సిటీ రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలోలి గౌరవ డాక్టరేట్ ను అందించారు.

# ముగిసిన ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో జనవరి 27 ( నిజం చెబుతాం )
ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. రామంతాపూర్కు చెందిన సందీప్, డివిజన్ అధ్యక్షులు రఫీ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ ను రామంతాపూర్ చిన్న చెరువు ఏరియాలో నిర్వహించారు. విజేతలకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ టోర్నమెంట్ లో విన్నర్స్ గా అసిఫ్ టీం, రన్నర్స్ సిద్దిక్ టీం విజయం సాధించాయి. విజేతలకు నగదు బహుమతులుగా రూ. 15,000, రూ. 7,500 చొప్పున పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి టోర్నమెంట్ ను నిర్వహించిన నిర్వాహకులు సందీప్, రఫీ లను అభినందించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ జిమ్ సందీప్ ఆకారపు అరుణ్ ,ఉదయ్ భాస్కర్ గంగపుత్ర ,వజీర్ బాబా ,బులెట్ అశోక్ ,సంధ్యారాణి ,గాయత్రి, ఆదినారాయణ గౌడ్ ,పూస సత్తయ్య ,మహమ్మద్ అతీక్ సురేష్ యాదవ్ ,మిట్టు గౌడ్, హరీష్ గౌడ్, మొహమ్మద్ షకీల్ ,మామ షబ్బీర్ ,మహమ్మద్ నయీమ్ వాసు నాయక్ చిన్న సూరి మధు నాని సాయి జాను బన్నీ యాదవ్ పాల్గొన్నారు

# ఇర్విన్ లో అఖిలపక్ష నాయకుల నిరసన



మాడ్గుల జనవరి 27 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని సోమవారం అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో వర్తక వ్యాపార సంస్థలను మూసి వేయించి ఇర్విన్ బస్టాండ్ ఆవరణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో ఇర్విన్ ను మండల కేంద్రంగా ప్రకటిస్తూ జీవో జారీ చేసిన అనంతరం అసెంబ్లీ ఎన్నికలు రావడంతో బిఆర్ఎస్ పరాజయం చెంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి రాగా ఇర్విన్ మండలంపై ప్రభుత్వం ఎటు తేల్చకపోవడంతో గ్రామస్తులు నిరుత్సాహంతో ఉన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవ చూపి ఇర్విన్ ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయుటకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి త్వరలో మండల కేంద్రంగా ప్రకటింప చేస్తారని అఖిలపకక్షం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు, విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు,వ్యాపారస్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బెస్ట్ టాక్స్ పెయిర్ అవార్డు అందుకున్న పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో జనవరి 27 ( నిజం చెబుతాం ) గ్లోబల్ బిజినెస్ నెట్వర్క్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీకాంత్ కడారి జీబీన్ సంస్థ ఏర్పాటు చేసి సమాజంలో ఉన్న హిందూ వ్యాపారం చేసే వ్యక్తులను ఒకటి చేసి ఒకరికొకరుగా పరిచయ వేదికలు ఏర్పాటు చేస్తూ వ్యాపారం అభివృద్ధిలో భాగంగా వారి సహకారాలు అందిస్తున్నారు. అందులో భాగంగా లకిడికపూల్ లో రిపబ్లిక్ డే సందర్భంగా బెస్ట్ టాక్స్ ప్లేయర్ అవార్డు వివిధ వ్యాపారాలు చేస్తున్న వారిని సన్మానించి టాక్స్ కడుతున్న వారికి మెమెంటో అందజేశారు, అవార్డు గ్రహీత పంజాల శ్రావణ్ గౌడ్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భారతదేశంలో వ్యాపారం చేసే ప్రతి ఒక్కరు ఇన్కమ్ టాక్స్ కట్టాలి భారతదేశంలో అభివృద్ధిలో పాలు పంచుకోవాలని నరేంద్ర మోడీ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమంలో మన వంతు హిందువులు బాధ్యత తప్పకుండా ఉండాలి అని కోరడం జరిగినది.

# కల్చర్ ప్రోగ్రాం స్టేజిని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో జనవరి 27 ( నిజం చెబుతాం ) డాక్టర ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లో గల జై జవాన్ కాలనీ మాజీ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై జవాన్ కాలనీ స్టేజ్ పార్క్ 2 లో జరిగిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా మాజీ సైనికులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్య, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎం ఏ కరిం, సహాయ కార్యదర్శి జి యస్ యన్ రావు కోశాధికారి రాజు , సాహెబ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డికి అభినందనలు తెలిపిన సుద్దపల్లి కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల జనవరి 27 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుద్దపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర గౌడ్, ఆ గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి శాలువతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసే అభినందనలు తెలిపారు. అంతకుముందు గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినట్టు ఆ గ్రామం మాజీ సర్పంచ్ గ్యార నరసింహ చెప్పారు. అదేవిధంగా సుద్దపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికకు సహకరించిన టిపిసి కార్యదర్శి సుదిని రామిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డిలకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్టు మాజీ సర్పంచ్ గ్యార నరసింహ వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్,ఎటెల్లి శేఖర్ యాదవ్,పందుల మల్లేష్ గౌడ్,ఎం శివ, గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ఇట్టే సాయికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాల నంబర్ ప్లేట్లతో మూడు రాష్ట్రాల లో తిరుగుతున్న వాహనం,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో జనవరి 27 ( నిజం చెబుతాంమోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ వాహనాలను తనిఖీలు చేస్తుండగా ఈ వాహనంలో మూడు నంబర్ ప్లేట్లు ఉన్నాయి,ఉత్తరప్రదేశ్,ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ,మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి వివరాల ప్రకారం తనిఖీ చేస్తున్న సమయంలో అతను ఉత్తరప్రదేశ్ నుండి తెలంగాణకు వస్తున్నాడు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పట్టుబడిన వాహనదారుడు తెలంగాణ రాష్ట్రంలో వాహనాన్ని దుర్వినియోగం చేసాడు, వాహనం స్వాధీనం చేసుకుని నాగోల్ డ్రైవింగ్ ట్రాక్ లో పెట్టామని చెప్పారు .

# అవే మరియా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్జనవరి 27( నిజం చెబుతాంరాచకొండ పోలీస్ కమిషనరేట్ వారి ఆధ్వర్యంలో"షీ టీం" వారు రామంతాపూర్ అవే మరియా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో రెండవ తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు విద్యార్థులు పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేశారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా" షీ టీం" వారు విద్యార్థులకు మొబైల్ ఫోన్ ద్వారా ఆడే ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాల ద్వారా ఏర్పడే ఒత్తిడి దుష్పరిణామాలు, ఈవ్ టీజింగ్ నుండి భద్రతకు సలహాలు ,సూచనలు, బాలికల భద్రతా భరోసాకై "గుడ్ టచ్ బ్యాడ్ టచ్ "గురించి, అలాగే మత్తుమందు మాదకద్రవ్యాల గూర్చిన అప్రమత్తత చర్యలు,సైబర్ క్రైమ్ వంటి ఎన్నో విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లపై మంచి అవగాహనను "షీ టీం" కలిగించినందుకు అవే మరియా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరపాటి జయ ప్రతాప్ "షీ టీం"కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అంబర్ డివిజన్ నరేంద్ర నగర్ లో పర్యటించిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: జనవరి27( నిజం చెపుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి స్థానికంగా ఉన్నటువంటి రోడ్డు ప్యాచ్ వర్క్ సమస్యలను పరిశీలించడం జరిగింది, మరియు ఇటీవల నూతనంగా నిర్మించినటువంటి కమ్యూనిటీ హాల్లో వాటర్ బోర్ వేపించాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారుఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే నూతన సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తామని, ఎమ్మెల్యే తో మాట్లాడి వాటర్ బోర్ కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక బస్తి ప్రజలు స్వాతి,జయమ్మ,ఈ స్వాతి,రేఖ,అనసూయ, విజయలక్ష్మి,లతా,లావణ్య, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు

# పాండు,యాదయ్య గౌడ్ లను పరామర్శించిన ఎమ్మెల్యే

మాడ్గుల మండలం నర్సాయపల్లి కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ తండ్రి కొత్త చిన్నజంగయ్య గౌడ్ ఈ నెల 3న దివంగతులుకగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం పాండు తో పాటు ఆయన సోదరులను పరామర్శించారు. నాగిళ్ళ గ్రామానికి చెందిన ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉడుతలయాదయ్య గౌడ్ అనారోగ్యంతో చికిత్స చేయించుకోగా ఆయన నివాసంలో ఎమ్మెల్యే కశిరెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్లు బొజ్జ జగ్పాల్ రెడ్డి, కొప్పుల జగన్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, జెల్ల రమేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు పాలకూర్ల బాలరాజు గౌడ్,వరుణ్ కుమార్ గౌడ్,చిన్న యాదయ్య గౌడ్,వెంకటయ్య గౌడ్, జంగయ్య, సీఐ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో జగదీశ్వర్ గౌడ్ చే ఆర్.బి.ఆర్ ట్రస్ట్ కళామండపము ప్రారంభోత్సవం...




శేరిలింగంపల్లి, జనవరీ 27 ( నిజం చెపుతాం ) : - మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలో రాచమల్ల బాలయ్య రాములమ్మ దంపతుల స్మారకార్థం వారి వారసులు ఆ ర్.బి.ఆర్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు కీర్తి శేషులు రాచమల్ల వెంకటస్వామి గౌడ్ పటేల్ వారి సతీమణి నిర్మలా భాయ్, రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ , రాచమల్ల కృష్ణ గౌడ్ పటేల్ , రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ పటేల్ , రాచమల్ల కరణ్ గౌడ్ పటేల్ , రాచమల్ల భాస్కర్ గౌడ్ పటేల్, రాచ మల్ల సతీష్ గౌడ్ పటేల్, రాచమల్ల సృజన్ గౌడ్ పటేల్, రాచ మల్ల సృజిత్ గౌడ్ పటేల్ వారి సహకారం తో నిర్మించబడిన కళా మండపమును ఆదివారం రోజున శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ చే ప్రారంభించడం జరిగింది. సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాలుపంచుకుంటున్న రాచమల్ల కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఎం. రవికుమార్ యాదవ్ హాజరై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల వీరేందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్ సంజీవ్ రెడ్డి, చేగూరి లక్ష్మీనారాయణ గౌడ్, కిషోర్ గౌడ్, ఆర్. ఎల్. పి కృష్ణ గౌడ్, మురళీ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి గౌడ్,తాంద్ర రాంచందర్ గౌడ్, వీర మల్ల ప్రవీణ్ గౌడ్, ఇలియాస్ షరీఫ్, బండారు మోహన్ ముధీరాజ్, మహేందర్ ముధిరాజ్, యెల్లంకి శ్రీనివాస్ గౌడ్,మన్నె సురేష్ ముధిరాజ్, మానేపల్లి సాంబశివ రావు, ఎలమంచి ఉదయ్ కిరణ్ కుమార్, నడిమిటి కృష్ణ,రవి కుమార్ గౌడ్, సరస్వతి, మాధవి, మియాపూర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం లు సయ్యద్ యూసుఫ్ , కె.వసుంధరలు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకకు హాజరైన జగదీశ్వర్ గౌడ్.



శేరిలింగంపల్లి, జనవరీ 27 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కు చెందిన యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కుడుకుంట్ల రాంబాబు అనుజ దంపతుల పాప నితార తొలి జన్మదిన కార్యక్రమ వేడుక కి శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరై పాప ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, తాంద్ర రాంచందర్ గౌడ్, శ్రీకాంత్ రాయి కోటి, , నవీన్ నేత, ఎస్. రాజిరెడ్డి, బాలు మహేందర్, హరిగౌడ్, ఎస్.మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్, మంగలి నర్సింలు, పత్తి ప్రవీణ్ కుమార్, సత్య రాజ్, ఓంకార్, నరేష్ యాదవ్ , బాలు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాలయ్య , బండి.రామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.